# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

శనివారం 19, జూలై 2025 16 పేజీలు






16 లో..

దగాకోర్ భూసేకరణకు

## చెంపదెబ్బ

సీతారామాలిఫ్ట్ అవార్డ్‌పై జాతీయ ఎస్‌టి కమీషన్ కన్నెర్ర

హైద్రాబాద్‌లో శుక్రవారం ఉన్నతస్థాయి విచారణ

ప్రస్తుత ధరలతో పరిహారమివ్వాలని ఆదేశం

ఎకరాకు రూ.21 లక్షలిస్తేనే రైతుల అంగీకారం

గత అవార్డ్ రివైజ్ చేసితీరాలని గిరిజనుల డిమాండ్

అశ్వారావుపేట/ప్రభాతవార్త



2 లో..

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే..

# ప్రభుత్వ లక్ష్యం

-భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

-ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్‌తో కలిసి హాజరయ్యారు. సభ ప్రాంగణానికి విచ్చేసిన మంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలిచారు. అనంతరం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికలను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు



2 లో..

సిఎం రేవంత్‌రెడ్డి..

# ఫోన్ ట్యాపింగ్ దొంగ

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతం

భట్టి ఉత్తమ్ పొంగులేటి ఫోన్ల ట్యాప్

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వంద సీట్లు గెలుస్తాం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర క్యాబినేట్‌లో ప్రధానమైన కీలకమైన శాఖల ఉన్న మంత్రుల ఫోన్లను ట్యాప్ చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ దొంగ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఇటీవల మరణించిన వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కుటుంబసభ్యులను అలాగే పినపాక ఎమ్మెల్యే రేగా కాంతా రావు మాతృమూర్తి నర్సమ్మ ఇటీవల మరణించగా అక్కడికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,




2 లో..

పోలీస్ శాఖ అధికారులపై కింది స్థాయి సిబ్బంది

# బెదిరింపులు

- మాకు అనుకూలంగా ఉండాల్సిందే
- లేదంటే ఏసీబీకు పట్టుబడతారంటూ ఇన్ డైరెక్ట్ వార్నింగ్లు?
- తాజాగా భద్రాచలం,మణుగూరు ఘటనలకు ఇంటి దొంగలే కారణం...?
- ఏండ్ల తరబడి ఒకచోటే పాతుకు పోయి పెత్తనాలు
- వీళ్ళ ఆస్తుల వివరాలపై నిఘా వర్గాలు దృష్టి పెడితే

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:** "ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు... అంగట్లో అన్ని ఉన్నా కానీ... అల్లుడి నోట్లో శని ఉంది..." అన్న సామెతలను అక్షరాలా నిజం చేస్తున్నారు రక్షకభటులు.. ఎందుకంటే తాము సీనియర్లు అంటూ కింది స్థాయి సిబ్బంది ఇప్పుడు అధికారులను బెదిరించే స్థాయికి చేరుకున్నారని చెప్పక తప్పడం లేదు. పోలీస్ శాఖలో ఇప్పుడు కొత్త ట్రెండ్‌ను సృష్టిస్తున్నారు. మీరు ఈ మధ్యనే పోలీస్‌శాఖలోకి వచ్చారు.. మేమైతే ఎన్నో ఏళ్లుగా ఉంటున్నాం.. మాకు తెలియకుండా మీరేమి చెయ్యకూడదు... చేస్తే మాత్రం మీ మీద కంప్లైంట్ ఇస్తాం... మా సంగతి మీకు తెలియదు అంటూ ఇన్‌డైరెక్టుగా అధికారులను సైతం బెదిరించే స్థాయికి చేరుకున్నారని చెప్పక తప్పడం లేదు..

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు.గత పాలనలో చెల్లించని రూ.3750 కోట్ల పావల వడ్డీ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎర్పడిన తర్వాత రూ.865 కోట్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు.గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడు 15 నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతారని అన్నారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం, తొలి దశలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసింది. అలాగే, భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులే ఇవ్వలేకపోయిందని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుతో పాటు, ఆరోగ్యానికి హానికరమైన దొడ్డు బియ్యం స్థానంలో పోషక విలువలతో కూడిన సన్నబియ్యాన్ని అందించుతోందని మంత్రి అన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా భద్రాచ్నల ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందిందన్నారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని 390 మహిళ సమాఖ్య సంఘాల ద్వారా సుమారు 40000 మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. భద్రాచలంలోని గిరిజన మహిళలు తయారు చేసే రాగి మాల్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది అన్నారు. ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఆహార పదార్థాలు తయారీతో భద్రాచలం నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... భద్రాచలం నియోజకవర్గం లోని మహిళలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంత మహిళలు తయారు చేసే ఆహార పదా ర్థాలు దేశంలోని ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు నిర్వహణ, 500 కే గ్యాస్ బండ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు రూ.22,49, 230లు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరంమంత్రి మాట్లాడుతూ, భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలమని, ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారని, వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదని, పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలని అన్నారు.మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు. మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ అధికారులపై కిందిస్థాయి సిబ్బంది బెదిరింపులు...?

**(మొదటి పేజీ తరువాయి..)**

మా అనుభవం ముందు మీరెంతా... మీరు నిక్కర్లేసుకున్నప్పుడు మేము ఫీల్డ్ లోకి వచ్చాం.... మీకంటే మా అనుభవం గొప్పది... ఎందుకు చెప్తున్నామో అర్థం చేసుకోండి... లేదంటే ఏసీబీ అధికారులు వస్తే పట్టుబడక తప్పదు... మాకు అనుకూలంగా ఉండండి... మీకే మంచిది.. అంటూ పోలీస్ అధికారులపై కొందరు కిందిస్థాయి సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో నిజాయితీగా నిక్కచ్చిగా సమాజంలో తన నిబద్ధతతో ఒక మార్క్‌ను తెచ్చుకోవాలనే ఉద్దేశంతో వస్తున్న అధికారులు వీళ్ల ఇన్ డైరెక్ట్ వార్నింగులకు తలొగ్గుతున్నారని కొందరు విశ్లేషకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. నేను ఏండ్ల తరపడి ఇక్కడే పాతుకుపోయి ఉన్నాం... ఎవరు ఏంటో మాకు తెలుసు... ఏ పుట్టలో ఏ పాము ఉందో మాకు పూర్తి అవగాహన ఉంది... ఏ సమాచారం కావాలన్నా మా వద్ద ఉంటుంది... అని అధికారులకు దగ్గరై... మొదట్లో మంచి సిబ్బందిగా అధికారి వద్ద పేరు తెచ్చుకొని... క్రమ క్రమంగా అధికారులను తమ వలలో వేసుకునేందుకు ప్రయత్నిస్తారని... సఫలం అయితే సర్దుబాటు... విఫలమైతే టార్గెట్ చేసి మాట వినని అధికారి ఏ చోట దొరుకుతాడా... ఎలాగైనా తప్పుదోవ పట్టించి.. ఎక్కడైనా ఇరికిద్దామని కాసుకుని కూర్చుంటారని, అను నిత్యం అనేక పన్నాగాలు పన్నుతుంటారని,వీరి మాట వినని అధికారిపై సమాజంలో దుష్ప్రచారం చేసి ఏసీబీ అధికారులకు పరిచయం ఉన్న వారి చెవులు కొరికి సదరు అధికారి పేరును ఏసీబీ అధికారుల లిస్టులో చేర్పిస్తారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. తాజాగా భద్రాచలం, మణుగూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగిన ఏసీబీ దాడులకు ఇంటి దొంగలే కారణమన్న సందేహాలు ఆ సమయంలో భగ్గుమన్నాయి. మరికొందరు సిబ్బంది అయితే బల్ల గుద్ది మరి చర్చించుకున్నారు. ఇది కచ్చితంగా ఇంటి దొంగల పనేనని.

**– శాఖలు మారుతున్నారు తప్ప... ఏరియాలు మారడం లేదు...**

పోలీస్‌శాఖలో కిందిస్థాయి సిబ్బందిని అదే డిపార్ట్‌మెంట్‌లో శాఖలు మారుస్తున్నారు తప్పా వేరే ప్రాంతాలకు బదిలీలు చేయకపోవడంతో ఏళ్ల నుంచి పాతుకుపోయిన వారంతా అధికారులను ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బంది స్థానికంగా ఇక్కడే పాతుకుపోవడంతో పాటు అన్ని విభాగాల అధికారులతో పరిచయాలు, ఇతర శాఖల్లో కూడా పలుకుబడి, స్థానిక రాజకీయ నాయకుల అండదండలు, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారితో మంచి సంప్రదింపులు ఉండటంతో తన సర్కిల్‌ని పెంచుకొని తన పై అధికారులను బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. తమ మాట వినని అధికారులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించేలా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. వారే దగ్గరుండి సదరు అధికారులతో అవినీతి, అక్రమాలు చేయించి మరలా వారే ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు చేసి సదరు అధికారులను పట్టిస్తున్న దాఖలు కూడా లేకపోలేదు. ఖాకీలపై ఖాకీలే కన్నెర్ర చేస్తున్నారని, ఒకే శాఖలో ఉండే కిందిస్థాయి సిబ్బంది ఇలా పైస్థాయి అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందుకే ఏళ్ల తరబడి ఇక్కడే ఉన్న వారిని వేరే ప్రాంతాలకు బదిలీలు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

**– యేండ్ల తరబడి ఒకచోటే పాతుకుపోయి పెత్తనాలు**

వీరికి ఉన్న సీనియారిటీతో ఉన్నతాధికారుల వద్ద మంచి పేరును సంపాదించుకొని లేదా రాజకీయ ప్రముఖుల చేతనైన ప్రయత్నించి వీరు ఉన్న చోటు నుంచి కదలకుండా పాతుకుపోయి వీరి పెత్తనాలు సాగిస్తున్నారన్న సందేహాలు సైతం లేకపోలేదు. వీరి ఆస్తుల లెక్కలను పరిశీలిస్తే కళ్ళు బైర్లు కమ్ముతాయని...ఒక్కసారి అదే ఏసీబీ అధికారులు లేదా నిఘా వర్గాలు వీరిపై దృష్టి సారించి వీరి ఆస్తుల లెక్కలపై దృష్టి పెడితే అసలు నిజాలు బయటకు వస్తాయని కొందరు విశ్లేషకులు బాహటంగానే పేర్కొంటున్నారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడులకు కొందరు నిజాయితీ కలిగిన అధికారులు సైతం జంకి ఎక్కడ వేలు పెడితే ఏ ప్రమాదం ఉంచుకొస్తుందోనని.. ఏతాడు మెడకు చుట్టుకుంటుందోనని భయపడి... కళ్ళముందే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న వాటిని ఆపలేక వాళ్లల్లో వాళ్లే మదన పడుతున్నారని సామాన్య మానవులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా సామ దాన దండోపాయాలతో నిజాయితీగల అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నించి... లేనిపోని ఆశలతో ప్రేరేపించి... మాట వినకపోతే వారి భవిష్యత్తును అంధకారంలో నెట్టడానికి ప్రయత్నించే ఇటువంటి సిబ్బందిపై నిఘా వర్గాలు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ల ట్యాపింగ్ దొంగ

**(మొదటి పేజీ తరువాయి..)**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోన్లను సీఎం రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని కేటిఆర్ ఆరోపించారు.తన ముఖ్యమంత్రి సీటుకు ఎవరు ఎసరు పెడతారనే భయంతో ట్యాప్‌చేయడం జరుగుతుందని కాదంటే నువ్వు నీ మనవడి మీద ఒట్టేసి చెబుతావా అని సీఎం రేవంత్‌రెడ్డిని తూర్పారా పట్టారు. రాష్ట్రంలో వేలాది మంది ముఖ్యమైన కీలకమైన వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారన్నారు. ట్యాప్ చేయడం లేదని లైవ్ డిటెక్టర్ ముందు కూర్చొని చెబుతావా అని కేటిఆర్ ప్రశ్నించారు. ఈ పై ముగ్గురు మంత్రుల్లో ఒకరు పర్సంటేజిలకు ఒకరు కమీషన్లకు మరోకరు బాంబులేటి మంత్రి, మరోకరు వ్యవసాయశాఖ మంత్రిగా విఫలమైన వారు ఉన్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక కొడంగల్‌లో నాలుగు వేల కోట్ల కాంట్రాక్టులను పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దారాదత్తం చేశారని అలాగే సింగరేణిలో రూ.1300కోట్ల కాంట్రాక్టును సీఎం బావమరిదికి అప్పగించారని వీటన్నింటిని నిరూపించడానికి తాను సిద్దంగా ఉన్నానని మంత్రి కేటిఆర్ సవాల్ విసిరారు.

రాష్ట్రాన్ని రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు కొందరు మంత్రులు కలిసి దోచుకుంటున్నారని వీళ్లపాలనకు చరమగీతంపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బనకచర్ల పేరుతో గోదావరి జలాలను తన గురువు అయిన చంద్రబాబు నాయుడు తరలించకపోతుంటే గురుదక్షిణగా అప్పగించి మనకు రావాల్సిన 1960 టిఎంసిల నీటిని రాకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు.పరిపాలన చేయడం చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ఒకరోజు ఫోన్ ట్యాపింగ్ అంటూ, మరో రోజు కారు ఫార్ములా రేస్‌అంటూ,ఇంకోక రోజు కాళేశ్వరం కూలిపోతుదంటూ ఏ ఒక్కటి ఆధారాలు లేని అబద్దపు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవికి ఎంతో గౌరవం ఉంటుందని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి నుంచి మొదలుకొని చంద్రబాబు నాయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రోశయ్య, కేసీఆర్ లాంటి మహామనులు సీఎం పదవిలో ఎంతో హుందాగా వ్యవహరించారని రేవంత్‌రెడ్డి మాత్రం ఆ పదవికి అనర్హుడుగా విలన్‌పాత్ర పోషిస్తున్నారని వివరించారు.

రాష్ట్ర అభివృద్ధిపై కేసీఆర్ వస్తాడా కేటిఆర్ వస్తాడా చాలెంజ్ చేసిన రేవంత్‌రెడ్డి నేను వచ్చేసరికి పారిపోయాడని ఇప్పుడు ఆసెంబ్లీకి రమ్మంటున్నారని అయితే మైక్ కట్ చేయకుండా మాట్లాడించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి చర్చకు ఎక్కడికి రమ్మన్నా తాను సిద్దంగా ఉన్నామని వివరించారు.రైతులకు ఇస్తామన్న బోనస్‌ను ఆడపిల్లలకు ఇస్తామన్న తులం బంగారాన్ని వృద్దులకు ఇస్తామన్నా 4వేల పెన్షన్‌ను ఎగ్గొట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాకోర్టులో శిక్షించాలని పేర్కొన్నారు.నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే 2021లో కోర్టు ఇంజక్షన్‌ఆర్డర్ ఇచ్చిందని దానిని స్టే అని చట్టం తెలియక రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

**– నారా లోకేష్‌ను కలుస్తా కాని కలవలేదు –**

ఆంధ్రరాష్ట్ర హోం మంత్రి నారా లోకేష్‌ను తాను కలిసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని లోకేష్‌ని ఇప్పటి వరకు కలవలేదని ఒక వేళ కలిస్తే తప్పేముందని వివరించారు.లోకేష్ ఏమైనా దావుద్ ఇబ్రహీంమా గుండా కాదు కదా నీ పెద్ద బాస్ కొడుకే కదా అంటూ ఆయన సెటైర్లు విసిరారు.రేవంత్‌రెడ్డి చీకట్లో మోడి,అమిత్‌షా కాళ్లు పట్టుకుంటున్నారు. రాష్ట్రానికి వచ్చి మాత్రం బిజేపి, కాంగ్రెస్ మాత్రం విమర్శించుకుంటున్నారు. ఆ రెండు పార్టీలవి చీకటి ఒప్పందపు రాజకీయాలని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో సీతరామ, భక్తరామదాసు, కాళేశ్వరం,పాలమూరు, రంగారెడ్డిఎత్తిపోతల పథకాలను,మిషన్ కాకతీయ పథకాలు చేపట్టి రైతులను కేసీఆర్ కడుపులో పెట్టి చూసుకున్నారని రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్ ఇచ్చి దేశంలో ఉన్న తెలంగాణను నెంబర్ వన్ పాలనను తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఢిల్లీలో కేంద్ర మంత్రి సమక్షంలో జరిగిన కృష్ణా గోదావరి జలాల విషయంలో బనకచర్ల అంశమే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా మొదటి అజెండాలోనే బనకచర్ల ఉందని ఏపి మంత్రి నిమ్మల రామనాయుడు చెప్పాక కూడా రేవంత్‌రెడ్డి ఎందుకు అబద్ధం చెబుతున్నారో ప్రజలకు తెలపాలని పేర్కొన్నారు.కొన్ని మీడియా సంస్థలు యూట్యూబ్ వాళ్లు కొన్ని పత్రికలు రేవంత్‌రెడ్డికి బాగా ఊదుతున్నాయని వాళ్లు చెప్పినట్టు ఇతను ఆడుతున్నాడని రేవంత్ జుట్టు ఆ మీడియా సంస్థల చేతుల్లో ఉందని ధ్వజమెత్తారు.ఈ విలేకర్ల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్

**-ఆరుగురు నక్సల్స్ మృతి, మరికొందరికి తీవ్రగాయాలు**

**-మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**-భారీగా ఆయుధాలు స్వాధీనం**

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు నక్సల్స్ మృతదేహాలను పోలీసులకు స్వాధీనం చేసుకున్నారు. పలువురు తీవ్ర గాయాలు కాగా ఇంకా మృతదేహాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు, మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు ఉండనున్నట్లు పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాగా సంఘటన స్థలం నుంచి ఏకే 47 రైఫిల్, ఎస్ఎల్ఆర్ రైఫిల్‌తో సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, రోజువారీ వినియోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నందున, ఆపరేషన్ అనంతరం పూర్తి సమాచారం అందించనున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**- ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడిఏ**

మధిర జూలై 18 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర ఏ డి ఏ విజయ్ చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మధిర మండలంలోని మధిర, మడుపల్లి, నిదానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఏడిఏ తనిఖీ చేశారు. ప్రతి దుకాణంలో ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని దుకాణాల యజమానులకు ఆదేశించారు. ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి ట్రేడర్ లైసెన్స్ కలిగి ఉండాలి

**- వ్యాపారస్తులు ట్రేడర్స్‌తో ఏఎంసీ చైర్మన్**

మధిర జూలై 18 ప్రభాతవార్త :



ప్రతి ట్రేడర్ ట్రేడింగ్ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఏఎంసీ చైర్మన్ బండా నరసరావు తెలిపారు శుక్రవారం మార్కెట్ యార్డులో తన కార్యాలయంలో ఓల్డ్ స్టోరేజ్ వ్యాపారులు ట్రేడర్స్ తో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్చి కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో పేమెంట్ చెల్లించాలని ఒకసారి ధర నిర్ణయించిన తర్వాత ఎటువంటి పెండింగ్ లు పెట్టకూడదని రైతులకు న్యాయం జరిగే విధంగా పలు సూచనలు చేసినారు.ట్రేడ్ లైసెన్సులు తీసుకొనుటకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కొంత సమయం అవసరమని ట్రేడర్స్ కోరారు. దీనిపై , మధిర మార్కెట్ ను రెగ్యులర్ మార్కెట్ గా మార్చుటకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్తానని ఏఎంసీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ లు కె చంద్రశేఖర రావు, ఇల్లందు గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ గారు, కొత్తగూడెం మార్కెట్ సూపర్వైజర్ వెంకటేశ్వరావు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య

పెనుబల్లి, జూలై 18, ప్రభాతవార్త:



ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెనుబల్లి మండల పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని పార్థసారథి పురం గ్రామానికి చెందిన ఎట్టి వీరస్వామి మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి వస్తానని భార్యకు చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లకి, తెలిసిన వారి దగ్గరికి వెళ్లి ఉండవచ్చని వాకబు చేశారు. అయినా ఎక్కడ వీరస్వామి జాడ తెలియలేదు. ఎవరైనా స్నేహితులు ఇళ్లకు వెళ్లి ఉండవచ్చు అని కుటుంబ సభ్యులు వేసి చూశారు. గురువారం సాయంత్రం చౌడారం, భవన్నపాలెం ఫారెస్ట్ బీట్ పరిధిలోని అడవిలోని చెట్టుకి ఉరివేసుకొని మృతి చెంది ఉండడాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. మూడు రోజులు గడవడంతో కుళ్ళిన మృతదేహాన్ని కనిపించకుండా పోయిన వీరస్వామిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు పొగాకు పంటను సాగు చేశాడని పొగాకు పంటలో నష్టం రావడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన భర్త విగత జీవుడై కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న వీ ఎమ్ బంజర ఎస్ ఐ కే. వెంకటేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## బైబిల్ దగ్ధం చేసిన పదిమంది అరెస్ట్..

ఇల్లందు టౌన్, జూలై 18, ప్రభాతవార్త:

బైబిల్, కరపత్రాలను దగ్ధం చేసిన పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండలంలోని 21 పిట్ ఏరియాలో ఈనెల 17వ, తేదీన సాయంత్రం క్రైస్తవులు రోడ్డుపై మత ప్రచారం చేస్తున్నారని నరసింహారెడ్డి, జానకిరామ్, ప్రశాంత్, రమేష్, రంజిత్ కుమార్, సతీష్ కుమార్, సందీప్, పవన్, అఖిల్, జై ప్రకాష్ వారిని అడ్డగించారు. వారి వద్దనున్న బైబిల్, కరపత్రాలను బలవంతంగా తీసుకొని అక్కడే దగ్ధం చేశారన్నారు. పట్టణానికి చెందిన ముప్పాళ్ళ పాల్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు 10 మందిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## డెంటల్ హాస్పిటల్ అసిస్టెంట్ బాలకృష్ణ మృతి

మధిర జూలై 18 ప్రభాతవార్త :



గత నెల మిర్యాలగూడ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన మధిర కు చెందిన బాలకృష్ణ (24) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. గత నెల 29 న ఆదివారం రాత్రి మధిర పట్టణానికి చెందిన దంతవైద్యుడు భార్గవ్ మిర్యాలగూడలోని ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి తిరిగి మదిరకు వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ప్రమాదంలో వైద్యుడు భార్గవ్ తో పాటు ఆయనతో ఉన్న అసిస్టెంట్ బాల కృష్ణ తీవ్రగాయాలు పాలయ్యారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణ శుక్రవారం మృతి చెందాడు.

## రైతులు యూరియా కోసం పడిగాపులు

బోనకల్లు, ప్రభాతవార్త :

మండలంలో ని రావినూతల ప్రాథమిక సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం పడిగాపులు కాశారు. శుక్రవారం సహకార సంఘానికి రైతుల కోసం 25 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. గురువారం రాత్రి మండలంలో భారీ వర్షం కురిసింది. రైతులు సాగు చేసిన పత్తి చేసుకు వేసేందుకు పెద్ద ఎత్తున సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. రైతులు ఎవరికి వారే పరుగులు పెడుతూ యూరియా కోసం వెంపర్లా డారు. ఒక్కసారిగా రైతులు సంఘ సీఈఓ కార్యాలయంలో కి దూసుకువెళ్లి ఘర్షణకు దిగారు. కొద్దిసేపు సహకార సంఘం కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి పసులూరి వినయ్ కుమార్ చేరుకుని సీఈఓ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు



కావలసిన యూరియాతోపాటు నానో యూరియా ఇస్తున్నారన్న విషయాన్ని రైతులు తెలిపారు అన్నారు. రైతులు కావాల్సిన యూరియాని సహకార సంఘం ద్వారా అందుబాటులో ఉంచుతామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా కావలసినవారు తీసుకువెళ్లాలని సూచించారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడడం వలన ప్రయోజనం ఉంటుందన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు మంటల్లో దగ్ధ మవుతున్న టాటా ఏసీ ఆటో వాహనం

నేలకొండపల్లి, జూలై 18 ప్రభాతవార్త:



పైనంపల్లి గ్రామం వద్ద గల టోల్ గేట్ సమీపంలో శుక్రవారం ప్రమాదవశాత్తు టాటా ఏసీ ఆటో వాహనములో మంటలు చెలరేగి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సదరు వాహనం నడుపుతున్న డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఖమ్మం నుండి పైనంపల్లి టోల్ గేట్ మీదుగా హైదరాబాద్ కు టాటా ఏసీ ఆటో వాహనం వెళుతుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటనతో కొద్దిసేపు రహదారి పై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మధిర జూలై 18 ప్రభాతవార్త :



మధిర జీఆర్పి రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ఒక వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. మధిర జీఆర్పి అవుట్ పోస్ట్ హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు, తెల్లని గడ్డం గలిగి చారల టీ షర్టు వేసుకున్న సుమారు 35 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ట్రైన్ నెంబర్ 11020 ఎక్స్ప్రెస్ ట్రైన్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. సంఘటన స్థలంలో ఇతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మదిన ప్రభుత్వ ఆసుపత్రికి శవపంచనామ నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జీఆర్పి ఎస్సై కేసు నమోదు చేయగా, తాను దైర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుద్ధుని గుర్తించి అతని సమాచారం తెలిసినవారు 9848114202 9963641484. ఫోన్ నెంబర్లకు తెలియ చేయాలని కోరారు.

## సైకిల్‌ని ఢీ కొట్టిన బైక్ ఇరువురికి గాయాలు

కారేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:



సైకిల్ను బైక్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వివరాల్లోకెళ్తే సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన వస్రాం సైకిల్పై కారేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇల్లెందు కారేపల్లి ప్రధాన రహదారిపై ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో బైక్ అదుపుతప్పి సైకిల్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్పై ఉన్న సుమన్ తీవ్రంగా గాయపడగా, సైకిల్పై ఉన్న వస్రాంకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని కారేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన సుమన్ను మెరుగైన వైద్యం కోసం వైద్య సిబ్బంది 108 వాహనం ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

## ధ్వంసమైన రహదారికి మరమ్మత్తులు నిర్వహించాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాళ్లవాగు బ్రిడ్జి మరమ్మత్తుల వలన వెంకటాపురం నుండి అలుబాక వరకు రహదారిపై ఇసుక లారీలు తిరగడం వలన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ గుంతల కారణంగా అంబులెన్స్‌లు, బస్సులు వంటి రవాణా వాహనాలు కూడా రోడ్డు మీద సాగలేని పరిస్థితి ఏర్పడిందని, రహదారి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రహదారి మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, కొడాలి చంటి, రేపాక రాంబాబు, అబ్బినేని శ్రీనివాస్, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, వెంకటాపురం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొనే బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలను పరిశీలించిన వైద్యాధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పిహెచ్‌సి, పర్ణశాల పీహెచ్‌సీలను శుక్రవారం అదనపు డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సి వైద్యులు డా.రుక్మాకర్ రెడ్డి, రేణుకారెడ్డిలను ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. అదేవిధంగా ల్యాబ్ రిజిస్టర్స్, మందుల రిజిస్టర్లు, డెలివరీల గురించి సీజనల్ వ్యాధుల గురించి, టి బి కేసుల గురించి, ఎన్‌సిడి కేసులు గురించి, మలేరియా డెంగ్యూ వ్యాధుల తీవ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫ్రైడే ఫ్రైడే తప్పనిసరిగా చేయాలనే ప్రతి మంగళవారం శుక్రవారం చేయాలని సూచించారు. వైద్యాధికారుల వెంట డిపిఎంఓ పాయం శ్రీనివాసరావు, హెచ్ఈఓలు లింగ్యా నాయక్, వెంకటనర్సమ్మ, హెచ్‌వీ అమ్మాజీ, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఫార్మాసిస్టు కృపారాణి, హెల్త్ అసిస్టెంట్స్ ధర్మా, గంగాధర్, స్టాఫ్ నర్స్ సుజాత, ఎల్‌టీ సురేష్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ దత్తత పై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అక్రమంగా పాపను దత్తత తీసుకున్న ఇచ్చిన వారిపై దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.రాజేశ్వరి ఈ మేరకు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుకు పోలీసులు కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం మండలం చిన్న ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొరసా రమేష్ ఆదిలక్ష్మి దంపతులు అశ్వాపురం మండలం కూర్వపల్లి గ్రామానికి చెందిన మెస్స నరసింహారావు అమల దంపతుల వద్ద నుండి నెలల పాపను దత్తత తీసుకున్నారు. అక్రమ దత్తతపై జిల్లా బాలల సంరక్షణ విభాగం అట్టివారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు. ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చిన తరువాత పాపను మేమే పెంచుకుంటామని, ఎవరికి ఇవ్వమని కమిటీకి తెలపగా ఆ పాపను కమిటీ ముందు తల్లిదండ్రులకు అప్పగించారు. మరల సుమారు నెల క్రితం ఆ పాపను చిన్న ఆర్లగూడెంకు చెందిన కొరసా రమేష్ ఆదిలక్ష్మి దంపతులు ఆ పాపను తీసుకొని వారి వద్ద పెంచుతుండగా డిసిపిఓ దృష్టికి రాగా వారి ఆదేశాల మేరకు ఆపరేషన్ ముస్కాన్ టీం చిన్న ఆర్లగూడెం గ్రామానికి వెళ్లి ఆ పాపను గుర్తించి భద్రాచలం శిశు గృహ నందు రక్షణ సంరక్షణ కొరకు అప్పగించారు. అనంతరం సూపర్వైజర్ పి.రాజేశ్వరి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో అక్రమ దత్తతపై ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం పోలీసులు దత్తత ఇచ్చిన తల్లిదండ్రులను తీసుకున్న దంపతులు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెటల్ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక ఎన్‌హెచ్ నుండి శ్రీరాంపూర్ ఎస్టీ కాలనీ వరకు ఎన్నో సంవత్సరాలుగా ఫారెస్ట్ క్లియరెన్స్ లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకొని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులతోటి సంప్రదింపులు జరిపి రోడ్డు పనులకు అనుమతులను తీసుకొని రూ.23 లక్షల వ్యయంతో మెటల్ రోడ్డు కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌పటేల్. ఐటిడిఏ పీవో బీ.రాహుల్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, డీఆర్‌డీవో, జడ్పీసీఈవో, తహసిల్దార్, ఎంపీడీవోలు, సీడీపీవోలు, ప్రభుత్వ అధికారులు, ఏడు మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరతపై ఎమ్మెల్యేకు వినతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీతారాంపురం పరిసర ప్రాంత రైతులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఎరువుల కొరత గురించి వినతిపత్రం సమర్పించారు. యూరియా మరియు డిఏపి అందక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు సొసైటీల ద్వారా అందిస్తున్న ఎరువులు సరిపోవటం లేదు, అని ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రైవేట్ డీలర్లకు కూడా ఎరువులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నె సత్యనారాయణమూర్తి, కుంజ శ్రీను, బొల్లోజు వేణు, మాగంటి వెంకన్న, కొల్లి గోవిందు, సింహాద్రి, రాజేష్, చప్పిడి రామచంద్రరావు, ఆల నగేష్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుమ్ముగూడెం పరిధిలో గల సబ్ సెంటర్ ములకపాడులో గల అచ్చుతాపురం గ్రామంలో జరుగుతున్న ప్రోగ్రాంని మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డా.స్పందన ఫీవర్ సర్వే ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాం ని సందర్శించి గ్రామస్థులకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని చెప్పారు. నీటి కుండీలను రెండు మూడు రోజులకి ఒకసారి శుభ్రంగా కడుకోవాలని, ఈ సీజన్‌లో నీరు వేడి చేసిచల్లార్చిన నీటిని తాగాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలు వాడాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమం గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.రుక్మాకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మరాజు, సూపర్వైసర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ గౌడ్, కవిత, ఆశాలు రమణ పాల్గొన్నారు.






## గ్రీన్ భద్రాద్రి మొట్ట మొదటి మహిళా అధ్యక్షురాలిగా చిట్టే లలిత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్థానిక రెడ్ క్రాస్ బిల్డింగ్ నందు ప్రతిష్టాత్మక గ్రీన్ భద్రాద్రి 2025 - 2026 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షురాలిగా చిట్టే లలిత ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా లకావత్ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పూసం రవికుమారి, వైస్ ప్రెసిడెంట్లుగా సుబ్రహ్మణ్యం, తుమ్మల రాణి, కో.ఆర్డినేటర్‌గా లాయర్ పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీగా కమ్మ వాణిరామ్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా చిట్టె లలిత మాట్లాడుతూ.. తనని అధ్యక్షురాలుగా నియమించిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రీన్ భద్రాద్రి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తానని, భద్రాచలం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చి దిద్దటానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ యేగి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు పల్లింటి దేశప్ప, బోనాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఎ. ఉమాశంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



## నాసాలో భద్రాచలం శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసాప్రాజెక్ట్ రోబోటిక్ ఆఫ్రోయిడ్ ప్రోస్పెక్టర్ (ఆర్.ఏ.పి 3) అనే ప్రాజెక్టును విద్యార్థులు తమ స్వశక్తితో తయారు చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు స్టేట్ లెవెల్‌లో సెకండ్ ప్రైజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఇంకా ఇలాంటి కాంపిటీషన్ ఎగ్జామ్స్‌లో ముందు ఉండాలని కొనియాడారు. విద్యార్థులకు షీల్డ్స్, సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకాడమిక్ దీన్ వెంకట కృష్ణ, సిబ్యాచ్ ఇంచార్జ్ అలెయ్, ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా భూమి రికార్డు కార్యాలయంలో గ్రామ నక్షాలు లేవు...

**- ప్రజల హక్కులపై దాడి...**

**- ఆందోళన చెందుతున్న ప్రజలు**

కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:

జిల్లా భూమి రికార్డు కార్యాలయంలో గ్రామ నక్షలు లేకపోవడంతో ప్రజల హక్కులపై దాడిజరిగే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామంలో పాల్వంచకు చెందిన ఓ వ్యక్తి 10 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశాడు. సంబంధిత భూమికి తెలంగాణ ప్రభుత్వ పట్టా పాస్‌బుక్ కూడ పొందారు.అయితే, ఆ భూమిపై కొందరు తమదంటు వివాదం సృష్టించడంతో, బాధిత రైతు జిల్లా భూమి కొలతలు, రికార్డుల కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ నక్షను కోరారు. దీనికి పౌర సమాచార అధికారి ఇచ్చిన సమాధానంతో అందరూ అవాక్కయ్యారు. 'గ్రామ నక్ష చినిగిపోయింది, అందుబాటులో లేదు" అని సాక్షాత్తూ జిల్లా స్థాయిలో భూములకు సంబంధించి అన్ని రికార్డులు భద్రంగా ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో గ్రామ మ్యాప్ లేదని చెప్పడం దారుణం. దీంతో సదరు వ్యక్తి అయోమయంలో పడ్డాడు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ తరహా నిర్వాకం వల్లే గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోతున్నాయి... న్యాయం ఆలస్యమవుతోందని సదరు వ్యక్తి ఆవేదన చెందుతున్నాడు. ప్రతీ గ్రామ నక్షను పునరుద్దరించి డిజిటలైజ్ చేయాలి. సమాచారం ఇవ్వలేని అధికారులపై చర్యలు తీసుకోవాలి... భూమి రికార్డులను చక్కదిద్ది ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలని, న్యాయబద్ధంగా భూమిని కొనుగోలు చేసుకున్న వారి హక్కులను రక్షించాలని, ఈ అంశంపై అధికారులు తక్షణం స్పందించి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## కారుణ్య నియామకాలకు ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్

రుద్రంపూర్, జూలై 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం.షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కోసం జికెఓసీ ఆర్.సి.హెచ్.పి నందు విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన/ మరణించిన ఉద్యోగుల వారసులు 04 (నాలుగు) మందికి జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, జెవిఆర్ ఓసి మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, కె. దేవదాస్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించిన సీతాలక్ష్మీ

కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ బూడిదగడ్డ బస్తిలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు నరేంద్ర భవాని ఆధ్వర్యంలో వైభవంగా బోనాల వేడుక ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించారు. నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ బోయిన విజయకుమార్, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, నాగరాజు, అమన్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 నుండి జూలై 17, వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6,159 మంది తమ ఆధార్ నమోదు, సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్యాంప్‌లో అత్యధికంగా 3,772 మంది, భద్రాచలం క్యాంప్‌లో 801 మంది, ఇల్లందులో 714 మంది, మణుగూరులో 525 మంది, దమ్మపేటలో 347 మంది పాల్గొన్నారు. అన్ని క్యాంపులకు కలిపి మొత్తం 3,500 ఫిర్యాదులు స్వీకరించబడి పరిష్కారానికి చర్యలు చేపట్టబడ్డాయి అన్నరు.ప్రజలు ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయాలి అంటే తమ మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం, చర్ల, గుండాల, దమ్మపేట, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, టేకులపల్లి, ముల్కలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, అశ్వాపురం పినపాక, కరకగూడెం, కొత్తగూడెం, పాల్వంచ , సుజాత్‌నగర్, చంద్రుగొండ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి వంటి మండలాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు పంచాయతీ కార్యాలయాలు, మీశేవ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు స్కూల్ ఆధార్ టీంలు ద్వారా లభిస్తున్నాయి. కొన్ని మండలాల్లో త్వరలో ఆధార్ సేవలు ప్రారంభమవుతాయనీ అధికారులు తెలిపారు.స్కూల్ ఆధార్ టీమ్‌కు సంబంధించి ఏవైనా వివరాలు కావాలంటే జిల్లా మేనేజర్ వంశీ (ఫోన్ నంబర్: 7331115024)ను సంప్రదించవచ్చు. ప్రజలకు విజ్ఞప్తి ఏమిటంటే - మీ ఆధార్ మీ హక్కు. అందుచేత అవసరమైన అప్డేట్లు తప్పనిసరిగా చేయించుకోవాలి అని ఆధార్ సేవలపై ఫిర్యాదులు, సలహాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 1947 లేదా ఇడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ను కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .




## ఆలయ ఆస్తులను పరిశీలించిన అధికారులు

కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:

దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ ఉప కమిషనర్ కే. ఎల్ సంధ్యారాణి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం.వీరాస్వామిలు శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం పట్టణంలోని విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం సందర్శించినారు. తర్వాత కోర్టు వివాదములో ఉన్న చిట్టి వారి సత్రం, కామేశ్వరమ్మ సత్రం లతోపాటు నిర్మాణంలో కల ఆర్యవైశ్య సత్రంను కూడా పరిశీలించారు. దేవాలయ ఆస్తులను ఆక్రమించాలని చూస్తే సహించేది లేదని అన్నారు. ఆలయ ఆస్తుల పరిరక్షణ కోసం సిబ్బంది పాటుపడాలని చెప్పారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రేగాను పరామర్శించిన కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాతృమూర్తి మృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళికేటీఆర్‌తో కలిసి రేగా కుటుంబాన్ని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పరామర్శించారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నరసమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేటీఆర్ తో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీని నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, బండారి రుక్మాంగధర్, లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, అమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఖబ్రస్థాన్ కోసం స్థలం కేటాయించాలి

**- ఎంపీ ఆర్ ఆర్ ఆర్ కి వినతి పత్రం**

కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణములో ముస్లింలకు ఖబ్రస్థాన్ కు అదనంగా కేటాయించాలని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ రామసాహాయం రఘురామరెడ్డికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఆర్ ఆర్ ఆర్ ను కాగ్రెస్ ముస్లిం నాయకులు మర్యాద పూర్వకంగా కలిష్వారు. ఈ సందర్భంగా వారు వమాట్లాడుతూ పట్టణంలోని ఖబ్రస్థాన్ సట్లం పూర్తిగా సమాధులతో నిండిపోడంతో చనిపోయిన వ్యక్తుల అంత్యక్రియలకు స్థలం సరిపోడం లేదన్నారు. గతంలో ప్రభుత్వం ముస్లింల ఖబ్రస్థాన్ కోసం పాత కొత్త గూడెంలో 3ఎకరాల స్థలాన్ని కేటాయించిన రెవెన్యూ అధికారులు నేటికి ఆస్థలాన్ని ఖబ్రస్థాన్ కమిటీకి అప్పగించకపోడం విచారకరం అన్నారు. తక్షణమే 3 ఎకరాల స్థలాన్ని అందజేయలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసినవారిలో ఎం డి మసూద్ , మాజీ కౌన్సిలర్ జయంతి మసూద్, ఎం డి దావూద్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల హక్కులు కోసం పోరాటానికైనా సిద్ధం

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

**ఆళ్లపల్లి జూలై 18 (ప్రభాతవార్త):**

ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటాలే శరణ్యమనీ దశలవారిగా పోరాటాలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టకపోతే మన హక్కులను మనం సాధించుకోలేమని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టి పి టిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులు బానోత్ బొజ్యా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటాలే శరణ్యమని ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని ప్రభుత్వానికి తెలియచేసే విధంగా శాంతియుతమైన వ్యూహాత్మకమైన పోరాటాలే ప్రస్తుతం ఏకైక మార్గమని అన్నారు. ప్రభుత్వానికి తెలిసే విధంగా ఉద్యమాలు ఉధృతం చేయవలసిన అవసరం ఆసన్నమైనదని ఉపాధ్యాయులు పోరాటాలకి సిద్ధం కావాలని దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఈనెల 23 24వ తేదీలలో మొదటిగా మండల



తాహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్ పీసీ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టాలని ఆగస్టు 23న హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహా ధర్నాకు ఉపాధ్యాయులు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పిఆర్సి డి ఎ లు మరియు పెండింగ్ బిల్లులు వంటి పలు కీలక అంశాల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య బి రవి రమేష్ కుమార్ రాజా సంపత్ బావ్ సింగ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో వరినట్లు వేసిన విద్యార్థులు

**- క్షేత్ర పర్యటనలతో వ్యవసాయ పాఠ్యాంశాల సారాంశం త్వరగా అవగతం చేసుకుంటారు**

**- ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**

**అన్నపురెడ్డిపల్లి, జూలై 18(ప్రభాతవార్త):**





దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటి వ్యవసాయంలో ఎంఈఓ ఉండెటి ఆనంద్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు వరినాట్లు వేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం. ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎన్జిసి, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలోని మోదుగులకుంట చెరువు పరిసర ప్రాంతంలో వ్యవసాయ క్షేత్ర పర్యటనకు శుక్రవారం తీసుకెళ్లారు. వరినాటు పనిలో వ్యవసాయ కూలీలతో కలిసి విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వరినాట్లు వేశారు. ఉపాధ్యాయురాలు సుశీల. పాఠ్యాంశ పుస్తకాల్లోని వ్యవసాయ పాఠాల సారాంశంను విద్యార్థులకు వివరించారు. ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని. వ్యవసాయం ప్రాముఖ్యత. రైతులు ఆచరిస్తున్న సాంప్రదాయ, ఆధునిక పద్ధతులను అవగతం చేసుకుంటారని పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్ర పర్యటనలో ఎకో క్లబ్ ఇంచార్జి ఉపాధ్యాయులు సునందరెడ్డి, సుశీల, ఎన్జిసి ఇంచార్జి ఉపాధ్యాయులు లకవత్ జయరాం, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శంకర్ మహదేవన్, ఉపాధ్యాయుడు బి వెంకటేశ్వరరావు, సిఆర్పి శిరీష, ఖాసిం, 7వ తరగతి, 8వ తరగతి విద్యార్థులు ఉన్నారు.

## మండలంలో సిపిఐకి తిరుగులేదు

**- గ్రామ గ్రామాన సిపిఐ జెండా ఎగరాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 18 - ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలం లోని హమాలీ కాలనీలో సిపిఐ మండల 4వ మహాసభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ పురుడు పోసుకున్న గడ్డ లక్ష్మీదేవిపల్లి మండలం అన్నారు. మండలంలో పలు ప్రాంతాల అభివృద్ధికి సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక రకాల పోరాటాలను నిర్వహించి ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి సమస్యల పరిష్కారం దిశగా పని చేసిందని తెలిపారు. మండలంలో పోడు భూములు, అంబసత్రం భూముల సమస్యల పరిష్కారానికి సైతం భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి ప్రజల పక్షాన నిలబడిందని గుర్తు చేశారు. మండలంలో పలు ప్రాంతాలను సిపిఐ పార్టీ నిర్మించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బాటలు వేసిందని



తెలిపారు. మండలంలో ఎటువంటి ఎన్నికలనైనా జయించగలిగే పటిష్టమైన నాయకత్వాన్ని కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతం పూర్తి ఏజెన్సీ ప్రాంతమై ఉన్న ఇక్కడి ప్రజల అభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజాసేవే ముఖ్యమని భావించే నాయకత్వాన్ని కలిగి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా హమాలి సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చండ్ర నరేంద్ర, నలిగంటి శ్రీనివాస్, వెంకట నరసయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, గోవిందు, లింగయ్య, రవి, ఉపేందర్, కృష్ణ, రాజు, పూర్ణచందర్ రావు, రాంప్రసాద్, మాధవ్ రావు, కరిష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, మంద నిర్మల, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల జాతర

**కొత్తగూడెం టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:**



స్థానిక బూడిదగడ్డ బస్తీలోని శ్రీశ్రీశ్రీమహంకాళి అమ్మవారి ఆషాడమాసం బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ఉపాసకులు నరేంద్ర భవాని స్వామి ఆధ్వర్యంలో ఈ బోనాల జాతర నిర్వహించారు. ఆలయం నుంచి కొత్తగూడెం ఎంజీరోడ్ మీదుగా మరలా ఆలయం వరకు అమ్మవారి



రథోత్సవం జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా వివిధ వేషధారణలు నిలిచాయి. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించుకున్నారు.




## ఐద్వా మండల మహాసభను జయప్రదం చేయండి

**పాల్వంచ క్రైం, జూలై 18 - ప్రభాతవార్త:**



ఈ నెల 21న జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పాల్వంచ పట్టణ, మండల 5వ సభలను జయప్రదం చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభలు విజయవంతంకై పాల్వంచ సి ఆర్ భవన్ (సిపిఐ కార్యాలయం) లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వీసంశెట్టి పద్మజ పిలుపునిచ్చారు. సమాజంలో రోజురోజుకు మహిళలపై జరుగుతున్న వేధింపులు, హత్యలు, అత్యాచారాలు రకరకాల హింసలు పెరిగిపోతున్నాయని. భారత రాజ్యాంగంలో మహిళలకు అనేక రకాల హక్కులు ఉన్నప్పటికీ, ఈ మధ్యకాలంలో నిర్భయ, దిశ చట్టాలు వచ్చినప్పటికీ మహిళలకు భద్రత కరువైందని. పాలక ప్రభుత్వాలు చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే ఈ హింస ఇంకా పెచ్చరిల్లుతున్నదన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని., మహిళల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజా పోరాటాలను నిర్వహిస్తూ ఎన్నో విజయాలు సాధించిన భారత జాతీయ మహిళా సమాఖ్య పాల్వంచ మండల, పట్టణ 5వ. మహాసభలు ఈ నెల 21న పాల్వంచలో జరగనున్నాయని. ఈ మహా సభలకు పాల్వంచ మండల, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు. వగ్గెల పద్మ, డి. లక్ష్మీ, వై ప్రభావతి, సంధ్య, జి పద్మ, కే. ఈశ్వరమ్మ, వై మేరమ్మ, ఆర్ హేమలత, వాడే లక్ష్మీ,, కే స్వర్ణలత, వజ్జా. రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కార్పొరేట్ హెచ్ఓడిని కలిసిన సీఐటీయూ నాయకులు

**రుద్రంపూర్, జూలై 18 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు సివిల్ విభాగానికి నూతనంగా హెచ్ ఓ డిగా బాధ్యతలు చేపట్టిన పి రాజేంద్రప్రసాద్ ను శుక్రవారం నాడు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్, సివిల్ ఎస్ ఈ రాజేంద్ర ప్రసాద్ తో మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు . సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , కంపెనీ లాభాల్లో నడిచేందుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు శక్తినంతా ధారపోసి కష్టం చేసి పనిచేస్తుంటే వారికి ప్రతి నెల ఏడవ తేదీలో పే జీతాలు ఇవ్వల్సిన కాంట్రాక్టర్లు చెల్లించడం లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మిగిలిన సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ఈ ఈ కార్యక్రమంలో సింగరేణి కాళీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వై వెంకటేశ్వరరావు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు గూగుల్ సక్రం , సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్ నాయకులు గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పాలనలో మాకు గౌరవం దక్కింది

**- ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు పోస్తూ బాధలు, అవమానాలు గుర్తొచ్చి కన్నీరు పెట్టుకున్న లబ్ధిదారులు**

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్, ఇందిరమ్మ ఇల్ల కమిటీ**

ప్రభాతవార్త ముదిగొండ:

సొంత గూడు అనేది ప్రతి ఒక్కరి కల ఎన్నో సంవత్సరాలుగా సొంత గూడు లేక ఎన్నో బాధలను, అవమానాలను ఎదుర్కొని నేడు కాంగ్రెస్ పాలనలో తమకు ఇందిరమ్మ ఇల్లతో వారికి ఒక గౌరవం దక్కిందని కన్నీరు పెట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. మండల కేంద్రమైన ముదిగొండలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని అధికారులు, మండల నాయకులు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టి నేడు వారి గుండెలో చివరి శ్వాస వరకు నిలిచిపోతారని, రాష్ట్ర ప్రభుత్వములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనేదే ప్రభుత్వం ఒక ధ్యేయమని అందులో భాగంగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పదంలోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నేడు ముగ్గులు పోస్తుంటే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబాల కళ్ళలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీత ఎలిజిబెత్ , ఇందిరమ్మ ఇల్లు సూపర్డెంట్ గంట భాస్కరరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య, బిసి సెల్ అధ్యక్షులు బూరుగు శ్రీను, కొమ్ము నర్సింహా రావు, మల్లెల ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టకూరి శ్రీను, నాయిని వెంకన్న, బలంతు వెంకన్న, ఇరుకు ప్రభాకర్, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ, వేల్పుల హరికృష్ణ, నాగరాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, టీడీపీ జిల్లా నాయకులు మదాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఇరుకు నాగేశ్వరావు, ఇరుకు ఉప్పలి, ఎమ్మార్పిఎస్ నాయకులు కట్టకూరి సురేష్ తదితరులు ఉన్నారు.

# జమలాపురం బనిగండ్లపాడు పాఠశాలలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ

ఎర్రుపాలెం, జూలై 18 ప్రభాతవార్త:



మండల పరిధిలోని జమలాపురం బనిగండ్లపాడు ఉన్నత పాఠశాలలను అసిస్టెంట్ కలెక్టర్(లోకల్ బాడీ) శ్రీజ శుక్రవారం సందర్శించారు. రెండు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. జమలాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తమ పాఠశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని,పాఠశాలకు కండ్రిక,బంజర నుండి వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పై కోతులు దాడి చేస్తున్నాయని అసిస్టెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జమలాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ ను పెంచిన సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులను, ఉపాధ్యాయులను అభినందించారు. జమలాపురం పాఠశాల అప్ గ్రేడ్ అయినందువలన ఉన్న



పాఠశాలనే అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. పాఠశాల అప్గ్రేడ్ అయినందున ప్రభుత్వం నిధులను అందిస్తుందని వాటిని అంశాలవారీగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు.పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యతాపరంగా అదనపు తరగతి గదుల నిర్మాణం మంచినీటి సౌకర్యం మరుగుదొడ్ల ఏర్పాటు ఇలా పాఠశాలలో విద్యార్థులకు అవసరమే అన్ని సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం అందించే నిధుల ద్వారా నిర్మాణాలు చేపట్టానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో ఒక్కోసారి ఒక్కో నిర్మాణం చేసుకునే విధంగా ఆలోచన చేయాలన్నారు.ఫేస్1, ఫేస్2 అనే తేడా లేదని పాఠశాలల వసతుల అవసరాల ఆధారంగా నిధులు మంజూరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆలయ సిబ్బంది,అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదా లను అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ ఈఈ డి విన్సెంట్,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ,తాసిల్దార్ మన్నె ఉషా శారద,ఎంపీడీవో బి సురేంద్ర నాయక్,ఎంపీ ఓ శ్రీలక్ష్మి,ఎంఈఓ బి మురళి మోహన రావు,ఏపీఎం నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు నాగులంచ జ్యోతిశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అవకతవకలపై విచారణ చేయాలి

**- పంచాయతీ కార్యాలయం ముట్టడి చేసిన సిపిఎం నాయకులు**

మధిర జూలై 18 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అవకతవకలపై తక్షణమే విచారణ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గ్రామస్తులు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక అనర్హుల వివరాలతో వినతిపత్రాన్ని గ్రామ కార్యదర్శి కి అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మాట్లాడుతూ, ఖమ్మంపాడు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో తీవ్రమైన అవినీతి జరిగిందని అర్హుల కంటే అనర్హులకే ఇళ్లు ఎక్కువగా కేటాయించారని అన్నారు. పలువురు పేద కుటుంబాల వారు రేకుల షెడ్లలో, పట్టాలు కట్టుకొని నివాసముంటున్నారని, వర్షానికి గాలి దుమారానికి ఇల్లు పడిపోయిన పేదలకు వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు తొలి జాబితాలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వక పోవడం ద్వారా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం జరిగిందన్నారు. గ్రామంలో అధికార పార్టీకి చెంది పెద్ద మొత్తంలో పొలం ఉన్న వారు, ఉద్యోగస్తులు ఉన్న కుటుంబాలకు, ట్రాక్టర్లు



ఉన్న పక్క ఇల్లు ఉన్న అమెరికాలో జాబ్ చేస్తున్న కుటుంబాలకు, గత ప్రభుత్వం హయాంలో ఇల్లు వచ్చిన వారికి ఇల్లు మంజూరు చేయడం ఏమిటని గ్రామస్తులు నిరదిశారు. గ్రామంలో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో గ్రామ సభ పెట్టకుండా విచారణ జరిపించకుండా అధికారులు ఇందిరమ్మ కమిటీ నాయకులు ఇలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను తుంగలో తొక్కి ప్రవర్తించటం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను మళ్ళీ విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాపై అధికారులు ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించవలసిందిగా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య అంగడాలఅమరయ్య ఓడిత్యాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు తేజావత్పద్మమ్మ షేక్ మీరా బి,ధనలక్ష్మి పాల్గొన్నారు.




# భరత్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుక

మధిర జూలై 18 ప్రభాతవార్త:



భరత్ స్కూల్ లో ఆషాఢ మాసం లో జరిగే బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా బోనాలను తయారు చేయటం జరిగింది ఈ కార్యక్రమనుద్దేశించి డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి బోనాల విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జె. కోటేశ్వరరావు, డీన్ కె. రవీంద్రారెడ్డి, స్రవంతి, రాజేశ్వరి, పద్మ, ధనుష, ప్రియాంక, త్రివేణి, వరలక్ష్మి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు: పైడిపల్లి

బోనకల్, ప్రభాతవార్త :



కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పై మాట్లాడే ముందు కేటీఆర్ ఇంగిత జ్ఞానం తో మాట్లాడాలని అన్నారు.. గత పది సంవత్సరాల తీలీతీ పాలనలో ఖమ్మం జిల్లాకి ఏమి చేసారో,మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేసిందో తెల్సుకుందాము మీ నాయకుల్ని గ్రామాల్లోకి పంపించండన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు.జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులపై కేటీఆర్ మాట్లాడిన మాటలపై ఆయన మండిపడ్డారు.ఇంకోసారి కేటీఆర్ భాష మార్చుకోక పోతే ఖమ్మం జిల్లా ప్రజలు గతంలో మూడు సార్లు బుద్ధి చెప్పారని నాలుగోసారి కూడా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాట్లు చేయడం జరిగింది, ఈ సమావేశంలో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచపల్లి లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలో స్థానికంగా పార్టీల పొత్తుపై అధిష్ఠానం నిర్ణయం మేరకు నాయకులు పనిచేయాలని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు ప్రణాళిక ప్రకారం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

-పినపాక నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

-ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపనకు ముందడుగు

-సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం ఆయకట్టుకు సాగునీరు అందజేస్తాం

-గత ఎన్నికలలో గానే ఈ సారి ఎన్నికల్లో కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు బిఆర్ఎస్‌కు రానివ్వం

-ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బూర్గంపహాడ్, జూలై19, ప్రభాతవార్త: గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు మెట్ట ప్రాంతాల్లో ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పినపాక నియోజకవర్గం పరిధిలో మహిళా మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కల్పిస్తున్న పథకాల గురించి ప్రగతి నివేదికను తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు . గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు. గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వా తరాష్ట్టవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవి ధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పున రుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు. గత పాలనలో 18-60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15-65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల రేషన్ కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడేన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు



భూమి దారులను ఇబ్బందులకు గురి చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కొత్తగా పోడు చేయనియొద్దని పోడు భూములు ఉన్నవారి జోలికి వెళ్ళొద్దని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం లోని సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో పొల్యూషన్ కూడా అధికంగా ఉంటుందని, కార్మికుల వైద్య సేవల కోసం రెవెన్యూ శాఖ మంత్రిగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతమైన పినపాక, భద్రాచలం నియోజకవర్గం వర్షాకాలం వచ్చిందంటే ముంపు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించేవారని, ముంపు ప్రాంత ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా వారికి మెట్ట ప్రాంతంలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. దీనిపై ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఒక్కటంటే ఒక్క సీటు కూడా టిఆర్ఎస్ పార్టీకి రానివ్వం అని చెప్పినట్లుగానే రాబోయే ఎన్నికల్లో కూడా ఒక్కటంటే ఒక్క సీటు కూడా రానివ్వబోమని స్పష్టం చేశారు. కేటీఆర్ ఖమ్మం పర్యటనలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం లాభమని చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా కళ్ళు మూసుకుని కబోదిలా మాట్లాడకుండా కళ్ళు తెరిచి ఉమ్మడి జిల్లాలో చేసిన అభివృద్ధిని చూడాలని హితవు పలికారు.

**-నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రజా పాలన లక్ష్యం**

**-పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక నియోజకవర్గం లో 4700 స్వయం సహాయక సంఘాలలో 46వేల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా కుటుంబం, గ్రామం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ బండ, మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యు, రేషన్ కార్డులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి ఎన్నో



కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటికే 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యం అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు మంజూరు, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దోమలపాడు ప్రాజెక్టు అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిందిగా మంత్రిని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపన, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.

**ఇందిరా మహిళా శక్తి సంబరాలు - మహిళల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి 500 రూపాయల్లో గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు మరింతగా స్వేచ్ఛను కలిగిస్తున్నాయని చెప్పారు. ఇంటి పనులతో పాటు మహిళలు స్వయం ఉపాధికి తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ కొత్త యూనిట్లను స్థాపిస్తూ మోడల్‌గా మారుతున్నారని వివరించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, గ్రామీణ స్థాయిలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని తెలిపారు. ఇంటికి యజమానిగా మారుతున్న మహిళలు ప్రభుత్వ సహకారంతో స్వయం సమృద్ధికి పురోగమిస్తున్నారని అన్నారు.అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా19.18 కోట్లు, వడ్డీ లేని రుణాలు 3341 సంఘాలకు 3.26 కోట్లు మరియు రుణబీమా ద్వారా ఐదు లక్షల 5,19 రూపాయల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, బూర్గం పహాడ్ తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏపీఎం నాగర్జున, నియోజకవర్గంలోని అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళల ఘనత అభినందనీయం

-ప్రధాని మోడీ నోట భద్రాచలం మాట పలకించడం హర్షణీయం

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త : ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకోవడమే కాక ఐటీడీఏ ఎంఎస్ఎంఈ గ్రూప్ మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత లండన్ వరకు చేరుకొని ప్రధాని నోట మన భద్రాచలం పేరు రావడం ఎంతో గొప్ప విషయం అని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ రేల మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం సందర్భంగా వివిధ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు, న్యూట్రి మిక్స్, న్యూట్రి డ్రైమిక్స్, రాగి జావా, జొన్న జావా తయారుచేసి



ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు, ఓం శక్తి మహిళా ప్రొడక్ట్స్, భద్రాద్రి మిల్లెట్, లక్ష్మీ గణపతి, దమ్మక్క జాయింట్ లియాబిలిటీ గ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, వీరు అమ్మకాలు జరుపుకోవడానికి దేవస్థానం ప్రాంగణం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం అవకాశం ఇవ్వడమే కాక వీరికి మార్కెట్ సౌకర్యం కల్పించడానికి కృషిచేసిన ఐటీడీఏ పీవోకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు మహిళలు మంత్రివర్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, సమ్మక్క, లలిత, సున్నం ఈశ్వరి,సున్నం స్వాతి,వసుంధర, జగ్గా కుమారి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

-నమ్మశక్యం కాని ఫలితం
-ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్ కిరణ్ కుమార్



**ఖమ్మం జూలై 18, ప్రభాత వార్త :**
సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ కుమార్ తెలిపారు. మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు , రెండు కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవటం, తలనొప్పి, వాంతులు, ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని, ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని "శ్వానోమా"గా నిర్ధారించటం జరిగిందన్నారు.వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్టరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు. రెండవ దశలో, రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి, సి1 ఆర్చ్ను అతి జాగ్రత్తగా వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ ను వేరుచేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ క్లిష్టమైన ట్యూమర్ ను తొలగించడానికి అత్యాధునిక కలర్ డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్, యం.ఆర్.ఐ.ని ఉపయోగించటం జరిగిందన్నారు.శస్త్ర చికిత్స సమయంలో న్యూరోమానిటరింగ్ ను ఉపయోగించి నరానికి సంబంధిత పర్యవేక్షణను నిర్వహించామని,శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఎడమచేతిలో నొప్పి తగ్గిందని, పట్టుదల మెరుగుపడిందని, కొత్తగా ఎలాంటి నర సంబంధిత లోపాలు కనిపించలేదని వెల్లడించారు. పేషంటు 5 నెలల తరువాత పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతోందని, ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్సలు ఉండాలని సూచించారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సకు సహకరించిన వైద్య బృందాన్ని యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించిందని డాక్టర్ కె .ఎస్ .కిరణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఏజిఎం చంద్రశేఖర్, బాధితురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

-పిడియస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన



**ఖమ్మం విద్యా విభాగం జూలై18, ప్రభాత వార్త:**
ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండా చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పి డి యస్ యూ ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్, టౌన్ నాయకులు అశోక్, శ్రీను, స్టాలిన్ లు అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం పట్టణం లో ఎన్ ఎస్పీ హై స్కూల్, నయాబజార్ హై స్కూల్ ఇంద్రనగర హైస్కూల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం విద్యార్థులు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి యస్ యూ ఖమ్మం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని అన్నారు. మూత్ర శాలలు, మరుగుదొడ్ల ఉపయోగాలు లేని పాఠశాలలు, రక్షిత మంచినీళ్ల లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ పట్టణ నాయకులు వెంకటేష్, ప్రాణవ్, అనిల్, రహీమ్, దినేష్, కళ్యాణ్, అరవింద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఐటీసీ టీఎన్‌టీయూసీ మిత్రపక్షాలు వినతి

**సారపాక, ప్రభాతవార్త :**
వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం సారపాక విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికు అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగ దాయకమైన ఈఎస్ఐ ఆసుపత్రి, సదుపాయాల కొరకు టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ వినతిపత్రం అందజేశారు. బూర్గంపాడు మండలంలో రెండు ఎకరాలకు తగ్గకుండా స్థలం కేటాయిస్తే ఐటీసీ సంస్థతో మాట్లాడి ఈఎస్ఐ ఆసుపత్రిని కట్టించడానికి కూడా గుర్తింపు సంఘం బాధ్యత తీసుకుంటుందని వారిని కోరారు. ప్రస్తుతం ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ నందు డాక్టర్లు, మందుల అందుబాటు, అంబులెన్స్ అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఆసుపత్రి స్థల కేటాయింపు విషయాన్ని వెంటనే చూడవలసిందిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుగ్గింపుడి శేశిరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో , కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండా చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పిడియస్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్, దండుగుల రామ్ చరణ్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు అన్నారు. పిడియస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో కళాశాల, హైస్కూల్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం విద్యార్థులు పిడియస్‌యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని తెలిపారు. మూత్ర శాలలు,మరుగుదొడ్ల ఉపయోగాలు లేని పాఠశాలలు,రక్షిత మంచినీళ్ల లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని, ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రవళి, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు



**ఖమ్మం కల్చరల్ జులై 18 ప్రభాతవార్త:**
ఖమ్మం మల్లెల మడుగు డబల్ బెడ్ రూమ్ సమీపంలో కొత్తగా వెలిసిన ముత్యాలమ్మ అమ్మవారి 16 రోజుల పండగ సందర్భంగా కాలనీ వాసులందరూ తమ వంతుక చాతనైన నైవేద్యాని బోనాలలో వండుకుని మేళా తాళాలతో , డప్పు వాయిదాలతో , నృత్యాలతో వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించారు . సకాలంలో వర్షాలు కురిసి , పాడు పంటలు మంచిగా పండి , ఆయురారోగ్యాలతో , సిరిసంపదలతో , సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యుడు , మల్లెల మడుగు డబల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ బోడ వీరన్న , డబల్ బెడ్ రూమ్ వాస్తులు , బయట నుంచి వచ్చిన వాళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .



# రేగుల చలకలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**రఘునాథపాలెం జులై 18 ప్రభాత వార్త**



రఘునాథపాలెం మండలం రేగుల చలక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మండల కాంగ్రెస్ నాయకులు ఎండపల్లి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొదటి విడతలో భాగంగా 13 ఇల్లు మంజూరు అయినట్టు సత్యం ప్రభాత వార్తకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ప్రజల కల నిజం చేసేందుకు ఐదు లక్షల వ్యయంతో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ చేపట్టిందన్నారు. అర్హులైన వారందరికీ విడతల వారీగా ఇల్లు నిర్మించ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి సత్యంతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎండపల్లి జగన్మోహన్ ,భూషయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ నీ మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు : శెట్టి రంగారావు

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 18 ప్రభాత వా ర్త :**



ఖమ్మం జిల్లాకి పరామర్శల పేరుతో వచ్చిన కెటిఆర్ పరామర్శలతో సరిపెట్టుకోకుండా ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తను మాట్లాడిన మాటలు తన స్థాయిని మించిన మాట్లాడిన మాటలుగా అందరికి అర్థమయ్యాయి. వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతంగా వున్న ఖమ్మం జిల్లాను ఆటవికంగా మార్చిన బి ఆర్ ఎస్ విధానాలను జనాలు మరచిపోలేదు.నేడు కెటిఆర్ మాట్లాడిన అసభ్యమైన మాటలు జనాలు చీదరకొడుతున్నారు.. మీరు మీ విధానాలు నచ్చక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అవినీతికి తావులేకుండా ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు . మీరు మరచిపోయిన మా మంత్రి తుమ్మల.. సీతారామ ప్రాజెక్టు క్రింద జూలురుపాడు, వైరా మండలాలో గోదావరి నీళ్లతో నింపి రైతుల కళ్లల్లో వెలుగులు నింపింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

## గుట్టమల్లారంలో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం గుట్టమల్లారం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ నిషాంత్‌రావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్లు రాంప్రసాద్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చిల్డ్రన్ స్పెషలిస్టులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 :

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఇద్దరు చిల్డ్రన్ స్పెషలిస్టులు చిన్నారులకు వైద్యసేవలు అందజేస్తున్నారని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ తెలిపారు. ఆయన శుక్రవారం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడారు. ఆస్పత్రిలో చిన్నపిల్లల స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుప్రియలు అందుబాటులో ఉండి చిన్నారులకు వైద్యసేవలు అందజేస్తున్నారన్నారు. ఆస్పత్రి నందు ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు చిల్డ్రన్‌స్పెషలిస్టులు, ఒక ఎనస్తీషియా, రేడియాలజిస్టు, జనరల్‌మెడిసన్ లాంటి స్పెషలిస్టు వైద్యులతో ఆస్పత్రి నందు రోగులకు వైద్యసేవలు అందించడం జరుగుతుందని, ప్రతిరోజు 300 నుంచి 500 వరకు



వైద్యసేవలు పొందితున్నారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు సురక్షితమైన ప్రసవాలు

### - వైద్యురాలు దుర్గ భవాని

పినపాక ప్రభాతవార్త, జూలై 18:

గర్భిణీ మహిళలకు ప్రభుత్వ వైద్యాలలో సురక్షితంగా సుఖప్రసవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గర్భిణీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యాశాల వైద్యురాలు దుర్గాభవాని కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలో గూడెం గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా విష జ్వరాలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేయించారు. గ్రామ ప్రజలతో వైద్యురాలు దుర్గా భవాని మాట్లాడుతూ ప్రజలు తమ ఆవాసాల వద్ద మురుగునీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్, రబ్బర్ లాంటి నిరుపయంగా



ఉన్న పాత్రల్లో నీరు చేరకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఈ బయ్యారం పంచాయతీలోని గాంధ్ల బయ్యారం వీధిలో పర్యటించిన వైద్యురాల దుర్గాభవాని గర్భిణీ మహిళల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలు ఆపరేషన్ లేకుండా జరిగే సుఖ ప్రసవాలు, తద్వారా జరిగే ప్రయోజనాల గురించి వారికి వివరించడం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేగాకు కేటీఆర్ పరామర్శ

కరకగూడెం, ప్రభాతవార్త:



మాతృవియోగంలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావును, మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పరామర్శించి రేగా



నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కాంతారావుకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ మంత్రులు, మాజీ ఎంపీ కవిత మరియు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, పలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పోడుదారులపై దాడులు చేసి అక్రమకేసులు

### - అటవీ అధికారుల తీరుపై ఎఫ్‌డీవో పిర్యాదు

కారేపల్లి జూలై 18 ప్రభాతవార్త :

సింగరేణి మండలం మాణిక్యారంరావుబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్‌పోడుకు ప్రత్యామ్నాయంగా నగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్‌కు ఒప్పుకున్నారని ఎఫ్‌డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్‌పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గురువారం చర్చలకు పిలిచి పోడుదారులను రెచ్చగొట్టి వివాదాన్ని తెరలేపారన్నారు. చర్చలకు




వెళ్ళిన ఘర్షణను ఆపిన నాయకులపైన కేసులు పెట్టటం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్లాంటేషన్ పోడు వివాదం జఠిలం కాకుండా చూడాలని పోడుదారుల న్యాయమైన డిమాండ్‌ను అమలు చేసి అక్రమంగా పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, నాయకులు కే.నరేంద్ర, భూక్యా శ్రీనివాస్, ఎఫ్ఆర్సీ కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 :



మణుగూరు రైల్వే స్టేషన్ నుంచి రద్దుచేసిన రైలు సర్వీసులన్నీ వెంటనే ప్రారంభించాలని, సింగరేణి, విజయవాడ ప్యాసింజర్ ట్రైన్లను మణుగూరువరకు పొడిగించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్‌మేనేజర్‌కు లేఖరాసి మణుగూరు స్టేషన్ మాస్టర్ మనోజ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య, ఆవుల నాగరాజు, దాట్ల సందీప్, ఎండీ ఇమాముద్దీన్, తన్నీటి నారాయణ, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ ఉద్యోగులకు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎస్డీ నాసర్‌పాషా, ఎండీ.హుస్సేన్‌ఖాన్, సయ్యద్ అఫ్జల్‌లను పీవీకాలనీ మస్జీద్ ఈ మహ్మదీయ మస్జీద్‌కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ సదర్ ఎండీ.హబీబ్, ఎండీ.ఇస్మాయిల్, షేక్ కుద్దూస్, షేక్ యూసఫ్‌అలీ, ఫర్వేజ్, గబ్బర్, షేక్ మీరా, బాబా, అన్వర్‌బేగ్, కరీముల్లా, నూరుద్దీన్, షేక్ దౌలత్‌అలీ, నయీమ్, ఫారూక్, జియా ఉల్‌హక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమహిళకు మహాలక్ష్మిపథకం అమలుచేయాలి

### - ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 18 :

ప్రతిమహిళకు మహాలక్ష్మి పథకం అమలుచేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి అన్నారు. ఆమె శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఐద్వా జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. స్వయంసహాయ సంఘాల ద్వారా పథకం అమలుచేయడం వలన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం ఉపాధి హామీ పనులకు సంబంధం లేకుండా ప్రతిరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు అందించాలన్నారు. ఈ సమావేశంలో లక్ష్మి, తోట పద్మ, పిట్టల నాగమణి, గౌరి, సారిక, ముత్యాలు, ధన, హతీజాబేగం తదితరులు పాల్గొన్నారు.



# మార్టిగేజ్ పేరుతో మోసం..

- టార్గెట్ పూర్తయిందని బొంకుతున్న వైనం..
- రైతులను నమ్మించి లక్షల కొల్లగొట్టిన బ్యాంక్..
- గాయత్రి మంత్రం జపిస్తున్న బ్యాంకు సిబ్బంది..




ఇల్లందు టౌన్, జూలై 18, ప్రభాతవార్త:




పట్టణంలోని పాత బస్టాండ్ కు సమీపంలో కొత్తగా వెలసిన ఓ బ్యాంకు సిబ్బంది రైతులకు మార్ట్ గేజ్ రుణాలు ఇవ్వకుండానే టార్గెట్ పూర్తయిందని కొత్త నాటకానికి తెర లేపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎవరికి కూడా ఒక రూపాయి ఇవ్వలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల అవసరాలను ఆసరా చేసుకున్న బ్యాంక్ సిబ్బంది ముందుగా విస్తృత ప్రచారం చేసింది. భూములను తనఖా పెట్టుకుని రుణాలు ఇస్తామని చెప్పింది. పంట సీజన్ మొదలు కావడంతో పెట్టుబడుల కోసం రైతులు ఆ బ్యాంక్ దారి పట్టారు. అయితే రుణాలు కోసం కొంత ముడుపులు కూడా సిబ్బందికి చెల్లించారు. అయినప్పటికీ రైతన్నల దరికి అ రుణాలు చేరలేదు. మరి ఆ ప్రైవేట్ బ్యాంకు యాజమాన్యం తనఖా రుణాల కోసం రైతులు ఇచ్చిన డబ్బులు ఎవరు జేబులోకి వెళ్లాయి అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. బినామీ పేర్లతో పెద్ద ఎత్తున మార్ట్ గేజ్ రుణాలను దొడ్డిదారిన దండుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే బ్యాంకు చుట్టూ ఇప్పటివరకు ప్రదక్షిణలు చేసినా ఎంతకీ రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు బ్యాంకు బాధ్యులను నిలదీశారు. మా టార్గెట్ అయిపోయిందని ఆకస్మాత్తుగా చేతులెత్తేశారు. గాయత్రి మంత్రం జపిస్తున్న ఆ సిబ్బంది నిర్వాకంతో ఈ బ్యాంకుని నమ్ముకున్న రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయం ముందే చెప్తే ఇతర మార్గాలను అన్వేషించే వాళ్ళం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ముంచుకొచ్చిన సమయంలో ఈ విధంగా మోసం చేస్తారని అనుకోలేదని వాపోతున్నారు. అయితే ఆ బ్యాంకు యాజమాన్యానికి ఈ విషయాలు తెలుసా తెలియదా అనేది అంతు పట్టడం లేదని రైతులు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇస్తామన్న రుణాలను వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో తక్షణమే బ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## జూనియర్ కాలేజీలో తల సేమియా టెస్టులు..

ఇల్లందు టౌన్, జూలై 18, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థులకు టెస్టులు నిర్వహించారు. మెడికల్ క్యాంపు లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 మంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు వైద్యులు పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వైద్య పరీక్షలు పేద విద్యార్థులకు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇది అనువంశిక రక్త సంబంధిత వ్యాధి అన్నారు. సాధారణంగా ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటాయి. కానీ ఈ వ్యాధిగ్రస్తులకు అవి కొడవలి ఆకారంలో ఉంటాయని తెలిపారు. దీనివలన శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుందన్నారు. అందువలన తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నీరు ఎక్కువగా తాగాలని, ప్రతినెల రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్




రామలింగేశ్వర రావు, పరాగ్ని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, ప్రసాద్ బాబు, ఏఎన్ఎంలు మీనా, సింధు, విమల, అనూష, అరుణ, శ్రీదేవి, హేమలత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి
- కొత్తగూడెంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాంరెడ్డి నియామకం

చుంచుపల్లి, జూలై 18 – ప్రభాతవార్త:




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్టు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

- రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకందేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మతతత్వ విధానాలు దేశానికి నష్టకారం

- ఎన్డీ నేత రాగూర్



ఇల్లందు, జులై 18, ప్రభాతవార్త:

భారత దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మత ఆధిపత్య ధోరణులు దేశానికి నష్టకరమని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జాతీయ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మతచాయాలు అలుముకొని యూనివర్సిటీలు, భిన్న మతాలు, మీడియా, రాజకీయ అభిప్రాయాలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఒకే మతం, ఒకే జాతి, ఒకే దేశం అంటూ హిందుత్వ దేశంగా మార్చేందుకు ప్రజాస్వామ్య విలువలు, భారత రాజ్యాంగంపై దాడులు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ, స్వేచ్ఛను కోరుకున్న వారిని టార్గెట్ చేస్తూ అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మతతత్వ విధానాలపై దేశ ప్రజలు సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 420 హామీలను మేనిఫెస్టోలో పెట్టి, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, 7వ గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని అధికారంలోకి వచ్చారన్నారు. అయితే అయితే ప్రకటించిన హామీలను అమలు చేయకుండా ఘోరంగా విఫలమయ్యారని తెలిపారు. రాష్ట్రంలో రేషన్ కార్డులను కూడా నిరుపేదలకు అందించకుండా, బ్రోకర్లకు అవకాశాలు కల్పించి భారీ అవినీతి, అక్రమాలకు తెర లేపారన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లను ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం చూస్తే ముఖ్యమంత్రి నుండి మొదలుకొని ప్రతిపక్ష నేత కేటీఆర్ వరకు బాధ్యతగా మాట్లాడే వైఖరిని వదిలేశారన్నారు. రాజకీయ విధానాలు గౌరవప్రదంగా ఉండాల్సింది పోయి, ప్రజలు అసహించుకునే విధంగా పరస్పరం ద్వేషించుకుంటున్నారన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అధికార పార్టీ ప్రలోభాలకు, కాంగ్రెస్ పార్టీ వర్గీయులకు లోను కాకుండా, డబ్బు ప్రలోభాలకు లోను కాకుండా ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేలా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల తరలింపులో ఇల్లందు ఏజెన్సీ కి అన్యాయం చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల తరలింపును వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో ఇల్లందు, గార్ల, బయ్యారం, మహబూబాబాద్ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నీళ్లు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించాలన్నారు. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలని సమీకరించి బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర అరుణ, కేజీ రామచందర్, కె.రమ, నాయకులు కెచ్చల రంగారెడ్డి, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, ముద్దా భిక్షం, నాయని రాజు, పాయం చిన్న చంద్రన్న, ఈసం శంకర్, మాచర్ల సత్యం, యాకుబ్ షావలి, రేసు బోస్, వాంకుడోత్ అజయ్, బుర్ర వెంకన్న, యదళ్ళపల్లి సావిత్రి, పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన రావు



దమ్మపేట రూరల్ జూలై 18 ప్రభాతవార్త : మాజీ మంత్రివర్యులు తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మం విచ్చేసిన సందర్భంగా దమ్మపేట మాజీ సొసైటీ చైర్మన్ మరియు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు ఖమ్మంలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల గురించి, దమ్మ పేటలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.

# కార్పొరేషన్ సబ్ డివిజన్ (పాల్వంచ)లో ఏసీబీ సోదాలు



- ప్రజల ఫిర్యాదు మేరకు తనిఖీలు
- పలు రికార్డులు పరిశీలన
- అనధికార సొమ్ము యాభై వేలు లభ్యం
- వివరాలు తెలిపిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్



పాల్వంచ క్రైం, జూలై 18 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల పాల్వంచ సబ్ డివిజన్లో శుక్రవారం ఏసీబీ డి.ఎస్.పి వై.రమేష్ సోదాలు నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పాల్వంచ సబ్ డివిజన్లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు అందుకున్న ఏసీబీ డి ఎస్ పి తన సిబ్బందితో అకస్మాత్తుగా పాల్వంచ సబ్ డివిజన్లో తనిఖీలు నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ సుజాత సమక్షంలో సిబ్బందిని తమకు అందిన ఫిర్యాదులపై ఆరా తీశారు. అనంతరం డి ఎస్ పి మాట్లాడుతూ కార్యాలయంలో అనధికార నగదు 50 వేలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తమ కందిన ఫిర్యాదు మేరకు పలు రికార్డుల అవకతవకల పై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు. అవినీతిపరుల పై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి: డి.ఎస్.పి పలు ప్రభుత్వ శాఖల్లో జరిగే అవినీతి కార్యక్రమాలు ప్రజల దృష్టికి వచ్చినట్లయితే ధైర్యంగా తమకు ఫిర్యాదు చేయాలని డి ఎస్ పి వై రమేష్ కోరారు. తమ పనుల నిమిత్తం గవర్నమెంట్ అధికారులను సంప్రదించినప్పుడు ఎవరైనా వస్తువు రూపంలో గాని నగదు రూపంలో గానీ లంచం డిమాండ్ చేస్తే 1064 గల ఏసిబి టోల్ ఫ్రీ నెంబర్‌కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. అవినీతిపరులైన ఉద్యోగులపై ఫిర్యాదు చేసిన వ్యక్తి యొక్క సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

- అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి
- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధి కారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాలను ఆకస్మికం గా తనిఖీలు చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళల కు అందుతున్న సేవలు, ఆసు పత్రి నిర్వహణ, ప్రజలకు అం దించనున్న చికిత్సలు, క్యాజు వాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రం లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజు కు ఎన్ని చేపడుతున్నవి, కేం ద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవ సర పరీక్షలు కేంద్రంలోనే చేప ట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతు న్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంట నే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రా మ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఎఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నా రు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటు లో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమి క ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశా లు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చే యాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపి ఎంత మంది వస్తు న్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసర మైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. రికార్డుల ని ర్వహణ పకడ్బందీగా ఉండాల ని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి డాక్టర్ జి. నాగులు తెలిపి మందులు సరఫరా కావాలన్నారు. భవ నం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడా రు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారిణి డాక్టర్ రిషిత, పశు వైద్య అధికా రి డాక్టర్ జి.నాగులు, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల పరి షత్ సూపరిండెంట్ టీ.నరేంద ర్, ఏవో బి.తారా దేవి, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామ హేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఫార్మ సిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు, స్టాఫ్ నర్స్ పుష్పలత, దీన కుమారి, వైద్య సిబ్బంది శంకర్, ధనుంజయ్, పశువైద్య శాఖ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత




దమ్మపేట రూరల్ జూలై 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యాసామాగ్రిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచాలని విద్యార్థులకు ఉత్తమ విద్య కల్పించాలనే లక్ష్యంతో 2022 23 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సహకారంతో విద్యాభివృద్ధికి ఖీ నేను సైతం చేయూతకై అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మరింత విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు. వేసవిలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక మెమెంటోలు అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్వచ్ఛత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శ్రమదానం నిర్వహించారు. పరిసరాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎంఈఓ కీసర లక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు ప్రభుదాస్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## టిబి వ్యాధిపై అవగాహన

దమ్మపేట రూరల్ జూలై 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో ప్రభుత్వ డాక్టర్ కె .దివాకర్ ఆధ్వర్యంలో టీబి వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబి వ్యాధిని ఏ విధంగా గుర్తించవచ్చు ప్రజలకు వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు రావడం, సాయంత్రం సమయాలలో జ్వరం, బరువు తగ్గడం, ఆకలి ఉండకపోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించాలని తెలిపారు. వైద్యుడు వెంటనే పరీక్షించి టీబి లక్షణాలు ఉన్నట్లయితే ఎక్స్ రే తీయడం, తెమడను పరీక్ష చేసి టిబి వ్యాధిని నిర్ధారించడం జరుగుతుందన్నారు. టీబి లక్షణాలు గుర్తించి సరైన చికిత్స అందిస్తే తగ్గిపోతుందన్నారు. టీబి సోకినవారు భయపడాల్సిన పనిలేదని ఆరు నెలల పాటు డాక్టర్ ఇచ్చిన చికిత్స తో పాటు మందులు వాడితే టీబి పూర్తిగాతగ్గుతుందన్నారు. టీబి లక్షణాలు కలిగిన వారి కుటుంబాలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. టీబి సోకినవారికి ప్రభుత్వం ప్రతినెల రూ : 500 నగదు న్యూట్రిషన్ కిట్లు అందిస్తుందని తెలిపారు. అలాగే ఎక్స్ రే అందుబాటులో ఉందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతనకల్‌లో అడపా ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి

**తల్లాడ, జులై 18, ప్రభాతవార్త :**

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో గ్రామ పెద్ద కళ్యాణపు వెంకటయ్య ఆధ్వర్యంలో అడపా అనిల్ సహకారంతో రూ. 10 వేలతో గడ్డి మందు తెప్పించి ఊరు మొత్తం పిచికారి చేయించారు. ఊళ్ళో డ్రైనేజీలలో బాగా గడ్డి పెరిగి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వైరల్ ఫీవర్స్ సోకకుండా ముందస్తు చర్యగా గడ్డిమందు పిచికారి చేయించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. అయితే అడపా అనిల్ స్థానిక ఎమ్మెల్యే రాగమయికు ప్రధాన అనుచరుడిగా కొనసాగుతుండగా నూతనకల్



స్వగ్రామం కావడంతో గ్రామంపై ఉన్న అభిమానంతో రూ. 10 వేలు ఖర్చు పెట్టి ఊరు మొత్తం గడ్డిమందు పిచికారి చేయించడం అభినందనీయం. ఈ సందర్భంగా గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదులు సులోచన కుటుంబాన్ని ఆదుకున్న తోటి ఉద్యోగులు

**తల్లాడ, జులై 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మోదుగు సులోచన కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. సులోచన కుటుంబ సభ్యులకు ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్ళ రాణి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు జిల్లా, మండల స్థాయిలో తమ సహాయార్థం రూ. 18 వేలను అందజేశారు. ఈ



కార్యక్రమంలో రమణా, నాగమణి, శశిరేఖ, జ్యోతి, శైలజ, రాణి, కృష్ణకుమారి, ధనలక్ష్మి, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి

**- క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ నివారణ**

**- డాక్టర్ త్రివేణి, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు**

**కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త :**

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలం మద్దుల పల్లి,లాల్యా తండా గ్రామాలలో శుక్రవారం 96 మంది నుండి పరీక్షల నిమిత్తం తెమడను సేకరించారు. క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం అ న్నారు.టీబీ బాధితులు క్రమం



తప్పకుండా మందులను వాడితే ఆరోగ్యవంతంగా కోలుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ కే.త్రివేణి, పిడిఎమ్ఐ, హెచ్ఈవో కె.వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు డి.రాధాకృష్ణ, నరేంద్రనాయక్,హెల్త్ అసిస్టెంట్ వీ.సుధాకర్, ఏఎన్ఎంలు కే.రమణమ్మ, ఎం.నాగమణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామేపల్లిలో భారీ వర్షం

**- రైతన్నల హర్షం**

**కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:**

కామేపల్లిలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షం కురిసింది. చాలా రోజుల తర్వాత భారీ వర్షం కురవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వర్షం పత్తి పంటకు, వరి నారుమడులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎండలకు వాలిపోతున్న పత్తి,వ నారుమడులకుజీవం పోసిందని తెలిపారు. పుష్కలంగా వర్షాలు కురవాలని,



సమృద్ధిగా పంటలుపండాలని వరుణ దేవుడిని వేడుకుంటున్నారు.

## లావుడియా విజయ భౌతిక కాయానికి నివాళులర్పించిన గింజల నరసింహారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య

**కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మృతి చెందిన లావుడియా విజయ భౌతి కాయానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మ య్య శుక్రవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని



పరామర్శించారు. విజయ మృతి పట్ల తీవ్ర సంతాపం ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, లావుడియా వినోద్, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొ న్నారు.

## నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు ఉండాలి

**- త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలి**

**- ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్**

**కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలనిత్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామపంచాయతీలో 23మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి సంతోష్ లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని.. త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసంఏ విధంగా ఇల్లు నిర్మించుకోవాలి అనే విషయం తెలియజేస్తూ 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాల్సిందిగా కోరారు.. ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి తోటి సంబంధిత యాప్లో ఫోటోలు తీసి అప్లోడ్ చేసిన పిదపనే డబ్బులు పడటానికి వీలవుతుందని అన్నారు. ఇల్లు నిర్మాణంఅర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు అప్పులు చేయకుండా మంజూరైన పైకంతో నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభం

**- విద్యార్థుల భవిష్యత్తుకు శిక్షణ తరగతులు పునాది ఇలాంటివి**

**- ప్రిన్సిపల్ విజయ కుమారి**



**కారేపల్లి జూలై 18 ప్రభాతవార్త :**

విద్యార్థుల భవిష్యత్తుకు శిక్షణ తరగతులు పునాది లాంటివని క్రమం తప్పకుండా రెగ్యులర్గా విద్యార్థులు ఏకాగ్రతతో నేర్చుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్ విద్యార్థులకు డిజిటల్ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశానుసారం విద్యార్థులకు ఫిజిక్స్ వాలా వారిచే ఎఫ్ సెట్ నీట్ క్లాట్ లాంటి పోటీ పరీక్షలకు ఆన్లైన్లో శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే వారిలో అత్యధికులు పేదవారే ఉంటారన్నారు.వీరు రూ.లక్షలు వెచ్చించి నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోలేరనిఇలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా తెలంగాణ అచీవర్స్ 2025 పేరిట తర్ఫీదు ఇవ్వాలని ఇంటర్ విద్యాశాఖ ఆలోచన అన్నారు.ఈ ఉచిత శిక్షణ ద్వారా మధ్యతరగతి విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలపై సరైన ప్రాధాన్యత కల్పించి, మెరుగైన ఫలితాల సాధనకు దోహదం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసినట్లు పేర్కొన్నారు.ఇంటర్ ఉన్నత విద్యాభ్యాసానికి వారధి. లాంటిదని ఈ దశలో వేసే అడుగే భవిష్యత్తును సైతం నిర్దేశిస్తుంది. అని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ఇంటర్ పూర్తి కాగానే జేఈఈ, ఎన్ఐటీ(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్) వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమై, రాయడానికి ఎంతో మంది ఉత్సాహం చూపుతారన్నారు. వీటిలో ఉత్తమ ర్యాంకు అనేది సాధిస్తే భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చన్నారు.అందుకే ఆయా పరీక్షల్లో ఈ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడమే ప్రధానంగా పెట్టుకుంటారన్నారు. . ఈ విషయంలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు వెనుకడుగు వేస్తున్నారని అయితే దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం విశేషం అన్నారు.ఇందులో భాగంగా రోజు 50 నిమిషాల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారన్నారు. . ఈ కోచింగ్లో ప్రతీ వారం విద్యార్థులకు ప్రత్యేక టెస్టును కూడా నిర్వహిస్తారు. విద్యార్థులకు అందించడానికి వీలుగా ప్రత్యేక స్టడీ మెటీరియల్ను తెలుగు అకాడమీ ద్వారా సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియాపై అవగాహన



ప్రతినిధి మహేశ్వరరెడ్డి, చిన్నం మల్లయ్య, చిన్నం ఆదినారాయణ, గుగులోత్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి, జూలై 18, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని బయ్యన్నగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఐఎఫ్ఎఫ్సీఓ వారి సౌజన్యంతో శుక్రవారం ప్రతి పంటపై నానో యూరియా పిచికారి ప్రదర్శన క్షేత్ర ప్రయోగం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నానో యూరియా భారతదేశంలో తయారు చేయబడ్డ ఉత్పాదన అని, దీని వలన ఉపయోగాలు వివరిస్తూ 500 మిలీ. నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడాలని తెలిపారు. నత్రజని పోషక వినియోగ సామర్థం ఎక్కువ వేసినా, ఎరువు 90 వినియోగంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి కె. నరేష్, కంపెనీ

## కేటీఆర్‌ని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్



సత్తుపల్లి జూలై 18 (ప్రభాతవార్త) :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రమైన ఖమ్మం శుక్రవారం వచ్చిన సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్, మహేష్ లు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి కొద్దిసేపు మాట్లాడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా పరిషత్లను, సర్పంచులను, ఎంపీటీసీ, లను జడ్పిటిసి, లను కౌన్సిలర్లు, కార్పొరేటర్లను, అత్యధిక స్థానాలు గెలువు పెంచుకునే విధంగా కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు నెరవేరలేదు వాటినే మనం ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకోవాలని కేటీఆర్ సూచించారు.

## బీరాపల్లి వాసి నర్సిరెడ్డిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మట్టా



వేంసూర్, జూలై 18, (ప్రభాతవార్త):

సత్తుపల్లి క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం రోజు వేంసూరు మండలం బీరపల్లి గ్రామ వాసి, మట్టా కుటుంబ ఆత్మీయులు,సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారస్తులు మందపాటి నర్సా రెడ్డి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించటం జరిగింది.ఈ కార్యక్రమం లో బీరపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.త్వరలో వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు మరియు బీరాపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తో కలిసి భారీ సమావేశం మీటింగ్ ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అని,గ్రామ అధ్యక్షులు బసిరెడ్డి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలకు జల పూజ చేసిన ఎమ్మెల్యే దంపతులు



పెనుబల్లి, జూలై 18, (ప్రభాతవార్త):

పెనుబల్లి మండలం వీఎమ్ బంజర్ ఎన్ఎస్పి కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు శుక్రవారం ఎమ్మెల్యే రాగమయి రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి గోదారమ్మకు జల పూజ చేశారు. అపర భగీరధుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి రైతులతో కలిసి పుష్పాభిషేకం, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ వర్షాలు కురవక నారుమళ్ళు , పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో సరైన సమయంలో గోదావరి జలాలను విడుదల చేయడం పట్ల రైతులతో కలిసి ఆనందం పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, మంత్రి పొంగులేటి కి, నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి శ్రీనివాసరెడ్డి



సత్తుపల్లి జూలై 18 (ప్రభాతవార్త) :

సత్తుపల్లి పట్టణం లో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కళాశాల విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల, తాగునీటి నీటి ప్లాంట్,కళాశాల ఆవరణను ఆయన పరిశీలించారు.పాఠశాల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, ఏఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాల్లో చదువుకుంటున్నారు, సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా అని పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకటరామయ్య ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయిందని పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. పాఠశాలలో ఏ వైనా సమస్యలుంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమ లు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్




పెనుబల్లి, జూలై 18, (ప్రభాతవార్త):

మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునివ్వగా అట్టి ధర్నాకు బయలేరిన పెనుబల్లి మండల సర్పంచ్ లను వీఎం. బంజర్ పోలీస్ లు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. తమ పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం ధర్నాకు బయల్దేరిన సర్పంచ్ లను శుక్రవారం ఉదయమే అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో పెనుబల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్, పెనుబల్లి సర్పంచ్ తావూ నాయక్, కోమటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల ఆరోగ్యం ముఖ్యం...

### - మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసిన కమిషనర్...

సత్తుపల్లి జూలై 18 (ప్రభాతవార్త):



వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పై దృష్టి కేంద్రీకరించాలని మున్సిపాలిటీలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులను, సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ కే నరసింహ అప్రమత్తం చేశారు. వర్షాకాలం సీజన్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్లక్ష్యం చేస్తే డెంగ్యూ విష జ్వరాలు తదితర వివిధ రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా దృష్టిలో పెట్టుకొని అధికారులు సిబ్బంది ఇప్పటినుంచి పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కమీషనర్ నరసింహ కోరారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సెక్షన్ విభాగాల అధికారులు వార్డ్ ఆఫీసర్లు తో మున్సిపల్ కమిషనర్ కే.నరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వర్షాకాలం సీజన్లో పారిశుధ్య నిర్వహణ పట్ల మెరుగుపరచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. నీరు నిల్వ ఉండే లోలెవల్ ప్రాంతాలను గుర్తించి దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ఖాళీ స్థలాల యజమానులకు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించుకోవాలని నోటీసులు జారీ చేయాలని కమిషనర్ నరసింహ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సహాయంతో పంట కాలవ పూర్తి...

సత్తుపల్లి జూలై 18 (ప్రభాతవార్త) :



సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగ మయి దయానందుఆదేశాలు మేరకు సింగరేణి సంస్థ వారు జెసిబి ని పంపించడంతో ఎంతోకాలంగా పూడిపోయి ఉన్నా పంట కాలువ శుక్రవారం పూర్తి చేయడం జరిగింది. మండల పరిధిలోని కిష్టారం పెద్ద చెరువు ఆయకట్టు రైతులకు కాలువ పూడిపోవడంతో పంట పొలాలకు నీరు అందక రైతులే ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం రైతులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద దృష్టికి తీసుకెళ్లడంతో కిష్టారం ప్రాజెక్ట్ అధికారి ఎం వి నరసింహారావు కి చెప్పటంతో శుక్రవారం ఆయన జెసిబి పంపించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకులు నరుకుల్ల అప్పారావు రైతుల సమక్షంలో జెసిబి సహాయంతో పూడిపోయిన పంట కాలవను శుక్రవారం తీయడం జరిగింది. ఈ చెరువు కింద పూర్వం 400 ఎకరాలు ఉన్నప్పటికీ సింగరేణి ఓపెన్ కాస్ట్ లో భూములు పోవడంతో అది నేడు దాదాపు 50 ఎకరాల వరకు మిగిలి ఉంది. కి ష్టారం రైతుల సమక్షంలో పంట కాలువ పూడిక పనులను పంచాయతీ కార్యదర్శి రమణ పర్యవేక్షించారు. గ్రామ నాయకులు నరుకుల్ల అప్పారావు గ్రామ రైతులు సింగరేణి సంస్థ పి ఓ నరసింహారావు కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగ మయి దయానంద లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టియుసిఐ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా ఆందోళన

నేలకొండపల్లి జూలై 18 ప్రభాతవార్త:

మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ టి.యు.సి.ఐ ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముందు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు ధర్నా ఆందోళన నిర్వహించారు. టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ నేలకొండపల్లి లోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, దీని వలన వారు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత




కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వ వెంటనే స్పందించి హాస్పటల్లో పనిచేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల రాబోయే రోజుల్లో కార్మికులతో పెద్ద ఎత్తున కార్మిక వర్గ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులు హిరాలాల్, ఎస్కే సైదావాలి, సాయిరామ్, సుజాత, వీరకుమారి, కౌసల్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన.!

**- మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి.!**

**- తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్**

తిరుమలాయపాలెం, జూలై 18 (ప్రభాతవార్త):



సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య మాదకద్రవ్యాల వాడకం. ప్రధాన నగరాలలో ఉన్న మాదకద్రవ్యాల వాడకం ఇప్పుడు గ్రామాలను పట్టిపీడిస్తుందని, మాదకద్రవ్యాల నిర్మూలనపై తిరుమలాయపాలెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎస్.ఐ కూచిపూడి.జగదీష్ విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరింపజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య



మాదకద్రవ్యాల వాడకం.యువత చెడు వ్యసనాలకు బానిస అవుతూ, ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన యువత, ఆదిలోనే చెడు వ్యసనాలకు బానిసవుతూ తమ ఉజ్జల భవిష్యత్తును అంధకారంలో పడి వేసుకుంటున్నారని ఆయన అన్నారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పేకాట, ఆన్లైన్ బెట్టింగులు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం బచ్చోడు పాఠశాలలో విద్యార్థులు ఇటీవల జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో ఉత్తమ క్రీడా స్ఫూర్తిని చాటారని, జోనల్ సాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ఎస్.ఐ జగదీష్ శాలువతో సన్మానించారు. విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో కూడా తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో ఎస్.కే సిలార్ సాహెబ్, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసుంధర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, పి.దేవేందర్, ఏ.శ్రీహరి, లక్ష్మణ చారి, శంప్రకాష్, సి.హెచ్.షర్మిల, వసతన, కే. ఏ జ్యోతి, స్వాతి, పి.డి.చంద్రకళ. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల అమలకై కొట్లాడుదాం

**- ఆదివాసులకు అండగా నిలుద్దాం..!**

**- ఇల్లందులో అరుణోదయ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**- అరుణోదయ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల శ్రీకాంత్**

తిరుమలయపాలెం, జూలై 18(ప్రభాతవార్త) :

దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రజల మౌలిక సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజా సంపదను దోచిపెట్టి పనిలో నిమగ్నమైందని, ప్రజా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని, మధ్యభారతంలో ఉన్న సంపదపై కార్పొరేట్ కంపెనీలు కన్నువేశాయని, దేశ సంపాదన కొల్లగొట్టడానికి చట్టాలను సవరిస్తూ మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా



ప్రధాన కార్యదర్శి పేరాల.శ్రీకాంత్ అన్నారు. ఈనెల 19వ తారీఖున అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ఇల్లందులో పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్షాలు ఆదివాసి ప్రాంతాలలో సంపదను జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అప్పజెప్పటానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ఇందులో భాగంగానే అటవీ ప్రాంతాలలో పోలీసు, మిలిటరీ బలగాలతో అడవులను నింపేశారని, అడవిలో నివసిస్తున్న మూలవాసులను అత్యంత దారుణంగా హింసించి చంపుతున్నారని, ప్రశ్నించిన మేధావులను హక్కుల సంఘం నేతలను జైల్లో నిర్బంధిస్తున్నారని, కళాకారులుగా దీనిని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం మన మీద ఉన్నదని వారు అన్నారు. ఈ సందర్భంలో వారికి అండగా రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఆదివాసులకు తోడుగా నిలబడటం కోసం అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర సదస్సును నిర్వహిస్తోందనీ ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం.

# వైరా నియోజకవర్గ సమస్యలపై కేటీఆర్‌కు వినతి

కారేపల్లి జులై 18 ప్రభాతవార్త :

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సింగరేణి మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ కు వైరా నియోజకవర్గ సమస్యలపై వివరించారు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ గతంలో మన పార్టీలో కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసే మదన్లాన్ని ఓడించడంలో అహర్నిశలు కష్టపడ్డారని గౌసుద్దీన్ కేటీఆర్ కు తెలిపారు నియోజకవర్గంలో మదన్లాల్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యకర్తలను తన ఎన్నంటే ఉంటూ సేవలు అందించారు కావున వైరా నియోజకవర్గంలో మదన్లాల్ కుటుంబం నుండి ఇన్చార్జి ఇవ్వాలని కేటీఆర్ కు గౌస్దిని తెలిపారు టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గంలో ఒక శక్తివంతమైన పార్టీ అని ఆ పార్టీ అంతే కొనసాగాలంటే మదన్లాల్ సతీమణి మంజులకు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరారు






# నీరుడు సాయమ్మ భౌతికకాయాన్నికి నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు...

తిరుమలాయపాలెం జూలై 18 (ప్రభాతవార్త) :



తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ మాతృమూర్తి నీరుడు సాయమ్మ 95 అనారోగ్యంతో మునుగ చెందగా విషయం తెలుసుకున్న మాలమహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం కాంగ్రెస్ జిల్లా నాయకులు వంందడి.ఇజ్రాయిల్, ఉన్నం.రాజశేఖర్ మాల మానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి.కనకరాజు ఉపాధ్యక్షులు ఎర్ర.గంగాధర్ తిరుమలయపాలెం మాజీ ఎంపీపీ కొప్పుల.అశోక్ కాసిమల్ల.మహేందర్, ఆంజనేయులు, సంకిదేవ,సుందర్ ఆమె భౌతికకాయాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మాదాసు శ్రీనివాసరావు నియామకం

నేలకొండపల్లి జూలై 18 ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్ గా కొత్త కొత్తూరు గ్రామం కు చెందిన మాదాసు శ్రీనివాసరావు నియామకమైనారు. అలాగే, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడుగా రాయగూడెం గ్రామానికి చెందిన తీగ రాములు నియామకమైనారు. ఈ మేరకు ఆ ఇరువురికి శుక్రవారం హైదరాబాదు నందు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉచితంగా రైలు, బస్సు పాసులు ఇవ్వాలని, ఉద్యమకారులకు పెన్షన్ లు ఇవ్వాలని, ఉద్యమకారుల పై పెండింగ్ లో ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులు పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు తమ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. త్వరలోనే జిల్లాలో అన్ని కమిటీలను వేసి జేఏసీని బలోపేతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు, ఎం. వెంకటేశ్వరరావు, కే. వెంకటనారాయణ, కే.వెంకట రెడ్డి, కే.మల్లికార్జున్, జే. కృష్ణ, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో అన్ని సీట్లలో మనమే గెలవాలి

**ఉమ్మడి జిల్లాలో గులాబి జెండా రెపరెపలాడాలి**

**ముగ్గురు మంత్రులు ఉండి ఉపయోగం లేదు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మట్టి కరిపించి ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గులాబిజెండా రెపరెపలాడాలని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమతా హాస్పిటల్ ప్రాంగణంలో మాజీ మంత్రి తుమ్మల పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా అభివృద్ధిని ఏ



మాత్రంపట్టించుకోవడం లేదని వ్యక్తిగతంగా ఆస్తులు కూడబెట్టుకొనే పనిలో ఉన్నారని కేటిఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటి దాకా మాకోసం కార్యకర్తలు నాయకులు కష్టపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేము కష్టపడి ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, సర్పంచ్‌లను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని సీతారామ ప్రాజెక్టు, రామదాసు ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ఆధునిక పనులు జరిగాయని అయినప్పటికి గత ఎన్నికల్లో రెండు పార్లమెంట్‌లు 9 ఆసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ కట్టబెట్టారని అయినప్పటికి ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. రైతులు విత్తనాలు, ఎరువులు దొరక్క గోసపడుతుంటే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో 2లక్షల టన్నుల ఎరువుల కొరత ఉందని ఎరువుల దుకాణం ముంగిట చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టి క్యూలో నిల్చుంటున్నారని కాంగ్రెస్ పాలన అంటే ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గత పదేండ్లలో ఉమ్మడి జిల్లాలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజిలు, రెండు జెడ్పి స్థానాలను, రెండు జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మిషన్ కాకతీయతో చెరువులను బాగు చేసి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆధునీకరించి కాలువ చివరలో ఉన్న ప్రతిరైతుకు నీరందించామని ఆయన వివరించారు. మంత్రులుగా చెప్పుకుంటున్న మంత్రులు కూడా అసమర్థులను ఆయా శాఖల మీద వారికి అవగాహన లేదని దీంతో ఖమ్మం, భద్రాద్రిజిల్లాలు వెనుకబడిపోతున్నాయని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారా మాత్రమే ఈ రెండు జిల్లాల అభివృద్ధి జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జెడ్పిచైర్మన్ లింగాల కమల్‌రాజు, పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ్ట ఖమ్మం కార్పొరేటర్లు, మాజీ గ్రామ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దగాకోర్ భూసేకరణకు చెంపదెబ్బ

**సీతారామాలిఫ్ట్ అవార్డ్‌పై జాతీయ ఎస్‌టి కమీషన్ కన్నెర్ర**

**హైద్రాబాద్‌లో శుక్రవారం ఉన్నతస్థాయి విచారణ**

**ప్రస్తుత ధరలతో పరిహారమివ్వాలని ఆదేశం**

**ఎకరాకు రూ.21 లక్షలిస్తేనే రైతుల అంగీకారం**

**గత అవార్డ్ రివైజ్ చేసితీరాలని గిరిజనుల డిమాండ్**

**పని కానిచ్చి డబ్బులెగ్గొట్టిన సర్కార్**

**రెవెన్యూ రికార్డుల్లో హక్కులే తొలగించి పారేశారు**

**తగిన ధర చెల్లించకుంటే పనులు సాగనీయమన్న బాధితులు**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**



సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కాలువల భూసేకరణ చివరికి రోడ్డున పడింది. ఈ పనుల కోసం 2019 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఆర్భాటంగా ఏక్విజేషన్ ప్రక్రియ మొదలెట్టి., ఎకరాకు రూ8 లక్షలిస్తామని గిరిజన రైతుల్ని నమ్మించి నిలువునా మోసం చేసింది. అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట, ఆసుపాక, పరిసర గ్రామాల్లో సాగిన నయవంచనకు సంబంధించి ప్రభాతవార్త మాత్రమే గతంలో అనేకమార్లు వరుస కథనాలను అందించిన విషయం విదితమే. అవార్డ్ డిక్లేర్ చేయడం, తదనుగుణంగా ఆయా భూములను రైతుల్నించి తీసేసుకుని అందులో కాలువలు తవ్వేసి, రికార్డుల్లో యాజమాన్య హక్కులు నిర్దాక్షిణ్యంగా తొలగించి పారేయడం వంటి దుర్మార్గపు పనులు చేసిందీ ఇరిగేషన్ శాఖ. అందుకనే మా వార్తల్లో ఈ అంశానికి "దగాకోర్ భూసేకరణ" అనే హెడ్డింగ్ ఇవ్వడం జరిగింది. ఇదిగో ఇస్తున్నాం అదిగో ఇస్తున్నాం టోకెన్ కొట్టేశాం అంటూ సంబంధిత అధికారులు నేటికీ అడ్డంగా బొంకుతున్నారు తప్ప, పేద గిరిజనుల చేతికి పైసా పరిహారం రాకపోగా, వారిపేరుతో ఉన్న భూముల్ని రెవెన్యూనుంచి తీసేయడంతో రైతుభరోసా వంటి పథకాలకూ వీళ్ళు దూరమైపోయారు. ఇదంతా అశ్వారావుపేట మండలానికి సంబంధించింది కాగా., ఇప్పుడు దమ్మపేట మండలం జగ్గారం గ్రామం వంతు వచ్చింది. ఇక్కడ ఏం జరిగిందో చర్చిద్దాం.

**ఇరిగేషన్ నయవంచనపై ఢిల్లీకి ఫిర్యాదు**

జగ్గారం గ్రామంలో ఫైల్‌నెంబర్: బి/622/2019 తేది: 30.09.2020 ద్వారా 102.39 ఎకరాల సాగు భూమిని ఈ ఎత్తిపోతల కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మొత్తం 124 మంది రైతులకు గానూ ఇందులో 122 మంది గిరిజనులే. సరే., అవార్డ్ డిక్లేర్ చేసి ఈ మమొత్తాన్నీ సర్కార్ తీసేసుకుంది. ఆరోజునుంచీ నేటిదాకా రైతులకు ప్రభుత్వం నుంచి పైసా పరిహారం విడుదల కాలేదు. భూములైతే దర్జాగా లాగేసుకున్నారు గానీ., కాంపెన్‌సేషన్ ఇవ్వకపోతే వాళ్ళేం తింటారనే కనీస ఇంగిత జ్ఞానం సర్కార్‌కి లేకుండా పోయింది. తమ సొమ్ములు ఇప్పించమంటూ,, బాధితులు ఎక్కని గుమ్మాలు లేవు. ఏ అధికారీ కనీస కనికరం చూపలేదు. "మాపని అయిపోయింది కదా ఎవరెట్లా పోతే మాంకేటి" అన్నట్లుగా నరరూపరాక్షసుల్లా ప్రవర్తించారు. పేద అమాయక గిరిజనులకు ఏం చేయాలో తోచలేదు. గడచిన నాలుగేళ్ళుగా అవస్థలు పడుతూనే ఉన్నారు. ఈ పరిస్థితులు ఇలా ఉండగా., మాజీ మంత్రి జలగం ప్రసాదరావు దృష్టికి ఈ విషయం వెళ్ళింది. వెంటనే ఆయన గిరిజన ప్రముఖులు కారం శ్రీరాముల నేతృత్వంలో విషయాన్ని జాతీయ ఎస్‌టి కమీషన్ కి ఫిర్యాదు చేయించారు. దీంతో కూసాలు కదలడం మొదలైంది. నయవంచకుల ఆటలు కట్టే శుభఘడియలు సమీపించాయి. తక్షణ విచారణకు కమీషన్‌నుంచి ఆదేశాలందాయి. ఉన్నతాధికారులంతా హడలెత్తిపోయారు. ఇన్నేళ్ళుగా నష్టపరిహారం చెల్లించకపోవడానికి కారణాలేంటో తెలియచేయాలని, అందుకోసం ఈనెల 18 వతేదీన హైద్రాబాద్‌లో జరిగే విచారణకు హాజరుకావాలని హుకుం జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం దిల్‌కుషా అతిథిగృహంలో జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యులు జటోత్ హుస్సేన్‌నాయక్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిగింది. ఎస్‌డిసి కార్తీక్ ప్రభుత్వం తరఫున హాజరయ్యారు. నాలుగేళ్ళుగా పరిహారం ఇవ్వకపోవడానికి కారణమేంటని విచారణాధికారి నిలదీయగా ఎస్‌డిసి వింతైన సమాధానం చెప్పారు. మిగతా చోట్ల అనేక చెల్లింపుల అత్యవసరం వల్ల జగ్గారం రైతులకు నాలుగేళ్ళుగా డబ్బులు ఇవ్వలేకపోయామని అనడంతో, కమీషన్ ఆగ్రహించింది. అలాంటప్పుడు మీవల్ల కానప్పుడు భూసేకరణ ఎలా చేశారు, ఎందుకు చేశారు, మరి ఇప్పుడు వాళ్ళ భూములు తిరిగి వాళ్ళకే ఇచ్చేయండని అనడంతో ఎస్‌డిసి నీళ్ళు నమిలారు. రైతు ప్రతినిధులు మాట్లాడుతూ., 2019 లో ఎకరాకు రూ. 8లక్షలిస్తామన్నారని, ఐతే ఇప్పటికే నాలుగేళ్ళు గడిచిపోవడం, అందునా ఈమధ్యనే జూలూరుపాడు లో ఇదే సీతారామా అవసరాలకు ఎకరాకు రూ. 21లక్షలిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. అదికూడా ఏజన్సీ గ్రామమే కదా అని గుర్తుచేశారు. ఐతే ఎస్‌డిసి కార్తీక్ ఎమంటారంటే., అది జాతీయ రహదారి పక్కన ఉన్నదని, అందుకనే దానికి అంత రేటు వచ్చిందని వివరించగా, రైతులు ఈ వాదనని తీవ్రంగా ఖండించారు. "హైవే పక్కన కాబట్టి ఈధర వచ్చిందని మీరు చెబుతున్నారు., కానీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు కారణంగా ఇంత పెంచామని ప్రొసీడింగ్స్‌లో చెప్పారు కదా ఇందులో ఏదినిజం" అంటూ రైతు ప్రముఖులు ఎస్‌డిసి ని నిలదీశారు. జూలూరుపాడు పరిసరాల్లో కేవలం పత్తి మాత్రమే పండితే., దమ్మపేట మండలంలోని మా భూములు పామాయిల్‌తో ఎకరాకు ఏడాదికి రూ. 2లక్షల ఆదాయాన్ని తెచ్చిపెడతాయని, ఆ భూములతో మాకు పోలికేంటని దుమ్మెత్తిపోశారు. చివరికి ఈ విచారణలో ఏం చెప్పారంటే., ఐతే రివైజ్ చేసి ఎకరాకు రూ. 21లక్షలు ఇవ్వండి లేదా వాళ్ళ భూములు వాళ్ళకి తిరిగి ఇచ్చేయండని కమీషన్ తీర్మానించింది. చూద్దాం ఏం జరుగుతుందో.



## ఖమ్మంలో కేటిఆర్ పరామర్శలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**


ఇటీవల చనిపోయిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు. రోటరినగర్‌లోని ఆయన మదన్‌లాల్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆయన సతీమణికి, కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు.

**సిపిఐ నేత పువ్వాడకు పరామర్శ-**

ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా సిపిఐ జాతీయ కమిటి నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును మమత హాస్పిటల్‌లోని ఆయన స్వగహంలో కలిసి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. పువ్వాడ నాగేశ్వరరావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులతో పలు విషయాలు చర్చించారు. అలాగే హెలికాప్టర్‌లో పినపాక వెళ్లి మాజీ ఎమ్మెల్యే కొత్తగూడెం భద్రాద్రి జిల్లాపార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఇంటికి వెళ్లారు. ఇటీవల రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ ఆనారోగ్యంతో మరణించగా పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త**





స్థానిక న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెం టెండ్ భూమేశ్వరరావు మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభిం భిస్తాయని తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు బోనాలను అలంకరించి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.